సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 135 వెల : 4 బుధవారం 30 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## ఉగ్రవాదం లేకుండా చేస్తాం: ప్రధాని మోడీ

పహల్గామ్ ఉగ్రవాద దాడికి ధీటైన సమాధానం ఇస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో మరోసారి అధికారులతో ప్రధాని మోడీ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీడీఎస్ అనిల్ చౌహాన్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, త్రివిధ దళాధిపతులు హాజరయ్యారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. భారత్ సైన్యంపై పూర్తి నమ్మకం ఉందని..ఉగ్రవాదం లేకుండా చేస్తామని అన్నారు. ఉగ్రవాదులకు తగిన సమాధానం ఇస్తామన్నారు. సైన్యమే స్థలం, టైమ్ చూసి జవాబిస్తుందని.. ఈ విషయంలో త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ప్రధాని మోడీ తెలిపారు.కాగా, ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఇవాళ కేంద్ర హోంశాఖ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. జమ్మూకశ్మీర్ భద్రతపై 40 నిమిషాల పాటు ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. సరిహద్దుల్లో భద్రతా చర్యలపై రేపు కేంద్రం సమీక్షించనుంది.



## నేడు విజయవాడకు సిఎం రేవంత్

- దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు
-పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్

**హైదరాబాద్,ఏప్రిల్ 29:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల

వివరాలు 2లో

## హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

- దుబాయ్ మీదుగా పాక్‌కు పయనం



**హైదరాబాద్,ఏప్రిల్29 :** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వాసుల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు, వారు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడంతో హైదరాబాద్‌లో ఉన్నవారు తిరుగు ప్రయాణం కట్టారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు దేశాన్ని విడిచి వెళ్లేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో పాకిస్థానీలు దేశం విడిచి హుటాహుటిన తమ దేశానికి పయనమయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న పాకిస్థాన్ వాసులను గుర్తించిన పోలీసులు.. వారు వెంటనే నగరం విడిచి

వివరాలు 2లో



2లో.

## పర్యాటకరంగంలో బలమైన పునాది వేశా

- మరోమారు ట్వీట్ చేసిన స్మితా సబర్వాల్

## రాజ్యసభకు పాకా నామినేషన్ దాఖలు

☛చంద్రబాబుతో బిజెపి నేతల మర్యాదపూర్వక భేటీ



**అమరావతి,ఏప్రిల్ 29:** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా భారతీ య జనతా పార్టీ నేత పాకా వెంకట సత్యనా రాయణ నామినేషన్ దాఖలు చేశారు.. ఏపీ శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి తమ నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. తదితర ఇతర నేతలు

వివరాలు 2లో



## తిరుపతి మంగళంలో దారుణం

**భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం**

**తిరుపతి,ఏప్రిల్ 29:** నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాదవశాత్తూ పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతి జిల్లాలో జరిగింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీ తుడా క్వార్టర్స్ హెచ్ఐజి ఫ్లాట్ నెంబర్ 63 లో 5 అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని అండాలయ్య జిపిఎస్ జీ ప్లస్ 3కి

వివరాలు 2లో

## మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా ?

■కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం ■ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు ■మధుసూధన్ రావు కుటుంబానికి 50 లక్షల సాయం
■మృతులకు జనసేన పక్షాన సంతాపం ■కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్



**మంగళగిరి, ఏప్రిల్ 29:** కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సం ఇదేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం

వివరాలు 2లో



## గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

- ఇద్దరు నర్సింగ్ విద్యార్థుల దుర్మరణం

**గద్వాల,ఏప్రిల్29:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. జిల్లా కేంద్రంలో నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఐదుగురు విద్యార్థినులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడని వారిని

వివరాలు 2లో

## చైనా రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం..

- 22 మంది మృతి



**బీజింగ్:** చైనాలో ఘరో అగ్ని ప్రమాదం సంభవించింది. చైనాలోని లియోనింగ్ ప్రావిన్స్‌లోని ఇయాయోంగ్ నగరంలో మంగళవారం జరిగిన ప్రమాదంలో 22 మంది మృతి చెందారు. ఈ ఘటనలో మరో ముగ్గురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్న మాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై స్పందించిన చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్.. గాయపడిన వారికి

వివరాలు 2లో

## మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

● రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం



2లో.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నేడు విజయవాడకు సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి..కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి.. దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.. ఆ తర్వాత పార్టీ మారి.. తెలంగాణ సీఎం అయినా.. వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది.. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో.. పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు..

# పర్యాటకరంగంలో బలమైన పునాది వేశా

### - మరోమారు ట్వీట్ చేసిన స్మితా సబర్వాల్

**హైదరాబాద్,ఏప్రిల్29:** ఇటీవల బదిలీ వేటుకు గురైన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్ట్ చేశారు. భగవద్గీతలోని 'కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన' శ్లోకంతో ప్రారంభించి.. 'పర్యాటకంలో 4 నెలలు పనిచేశా. నా వంతు కృషి చేశాను!. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 25-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాను. ఇది రాష్ట్రానికి మొదటిసారి. నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశను చూపేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ఒక బలమైన పునాదిని సృష్టిస్తుంది. పర్యాటక శాఖ పని శైలిని పునరుద్ధ రించాను. జవాబుదారీతనాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిం చాను. లాజిస్టిక్స్ అండ్ ప్రణాళికకు పునాది వేశాను. ప్రపంచ వ్యాప్త కార్యక్రమం కోసం.. ఇది ఖచ్చితంగా మరిన్నింటికి తలుపు లు తెరుస్తుంది' అని స్మితా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా, ప్రస్తుతం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్ పై ప్రభుత్వం బదిలీ వేటు- వేసింది. ఆమె ను ఫైనాన్స్ కమిషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# తిరుపతి మంగళంలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి తీసుకొని 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఉదయం నలుగురు మేస్త్రీలు భవనం 5వ అంతస్తు గోడకు పూత పని చేయడానికి వేసుకున్న బెడ్ కర్ర విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు కిందికి పడిపోయి మరణించారు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ డిఎస్పి, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సిఐ సునీల్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ముగ్గురు కార్మికులు ఒంగోలుకు చెందిన వసంత్ (40), ఒంగోలు శీను (38), పెళ్ళకూరు మండ లం, అక్క గారి పేట గ్రామం కు చెందిన బోటతొట్టి శ్రీని వాసులు (38) గా గుర్తించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి కిందపడిన కార్మికులను పరిశీలించి వారు మృతి చెందినట్లు-గా నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. నర్సింగ్ కాలేజ్ నుంచి హాస్టల్ కు వెళ్లే క్రమంలో బస్ పాయింట్ దగ్గర ఆగినప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గద్వాల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థిణులు మృతి చెందడం పట్ల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న అమ్మాయిలు, చిన్న వయసులోనే ఇలా మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, మృతుల కుటుంబాలకు అండగా ఉండాలని వారికి సూ చించారు. ఇదే ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న మరో విద్యార్థినికి అవసరమైన వైద్య సాయం అందించాలని కలెక్టర్‌ను, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతి ప్రకటించారు. మరణించిన విద్యార్థిణుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడుతున్నారు. తాజాగా నలుగురు పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడి పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. ఆ నలుగురిలో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, మరో బాలుడు ఉన్నారు. వీరంతా కూడా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ మీదగా పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. నలుగురు పాకిస్తానీలు ఆదివారమే హైదరాబాద్ నుంచి వెళ్ళిపోయారు. తెలంగాణలో మరికొంత పాకిస్తానీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు వెరిఫై చేస్తున్నారు. పాకిస్థానీలకు గడువు ముగింపు ఉండటంతో నిన్నటి వరకు నలుగురు పాకిస్థానీలు వెళ్ళిపోయినట్టు- అధికారులు చెబుతున్నారు. కాగా.. కేంద్రం ఆదేశాలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు. అయితే వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాపై ఉన్నారని, మిగిలిన వారందరికీ లాంగ్ టర్మ్ వీసాలు కలిగి ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో షార్ట్ టర్మ్ వీసా ఉన్న నలుగురు పాకిస్థానీలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా హైదరాబాద్ పోలీసులు నోటీ-సులు జారీ చేశారు. గడువులోపు దేశం విడిచి వెళ్లని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరికాలు జారీ చేశారు. ఈ క్రమంలో నలుగురు పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లిపోయారు. అయితే పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి వెళ్లేందుకు ఏప్రిల్ 29 వరకు కేంద్ర ప్రభుత్వం డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. మెడికల్ పరంగా వచ్చిన వారికి కూడా ఈరోజు వరకు గడువు విధించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అలర్ట్ అయి.. పాకిస్థానీలను గుర్తించి వారిని దేశం విడిచి వెళ్లాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. దీంతో నేటితో గడువు ముగియనుండటంతో ఇప్పటికే అనేక మంది పాకిస్థానీలు తమ దేశానికి తిరుగుముఖం పట్టారు.

# రాజ్యసభకు పాకా నామినేషన్ దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు.. నామినేషన్ వేసిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూటమి రాజ్యసభ అభ్యర్థి పాకా సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు... బీజేపీతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎంకు వివరించారు.. కొద్దిసేపు తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య చర్చ జరిగింది.. ఈ సమావేశంలో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.. రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో.. ఏపీ నుంచి రాజ్యసభకు ఖాళీ ఏర్పడింది.. ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇవాళ్టితో నామినేషన్ దాఖలు గడువు ముగియనుంది.. ఇక, టీ-డీపీ, జనసేన, బీజేపీ కూటమి నుంచి రాజ్యసభ బరిలో నిలిచేది ఎవరు? అనే చర్చ సాగుతోన్న తరుణంలో.. టీ-డీపీ-జనసేన.. బీజేపీకి ఆ స్థానాన్ని వదిలేసింది.. దీంతో.. పార్టీతో సుదీర్ఘ కాలం పనిచేస్తూ వస్తున్న పాకా వెంకట సత్యనారాయణను బీజేపీ తమ అభ్యర్థిగా ప్రకటించడం.. ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిపోయాయి.. 1980 నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ,జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, భీమవరం మునిసిపల్ కౌన్సిలర్‌గా ప్రజల మన్ననలు పొంది, ఓబీసీ సంఘాల నాయకుడిగా బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు-పడుతూ, రాజ్యసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన పాక వెంకట సత్యనారాయణ ఎన్నిక లాంఛనమే కానుంది..

# మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా ?

(మొదటి పేజీ తరువాయి)

ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ- సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు- వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉంటూ కొందరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# చైనా రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం...

(మొదటి పేజీ తరువాయి)

మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణం ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, ఈ నెలలో చైనాలో జరిగిన రెండవ అతిపెద్ద అగ్నిప్రమాదం రెస్టారెంట్ అగ్నిప్రమాదం. అంతకుముందు, ఉత్తర చైనాలోని హెబీ ప్రావిన్స్‌లోని ఒక నర్సింగ్ హెూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 20 మంది వృద్ధులు మరణించారు.

# మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

### ● రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం



**హైదరాబాద్,ఏప్రిల్29:** డ్రగ్స్ యువత జీవితాలను చిత్తు చేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టు-బడ్డాయి. రూ. 1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగర అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు..హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు. నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పేడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పేడ్లర్ శ్రీనివాస రాహుల్ లోకల్ పేడ్లర్స్ అభిషేక్, దవల్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డార్క్ వెబ్ ద్వారా పరిచయాలు పెంచుకుని పేడ్లర్ గా అభిషేక్ మారాడని వెల్లడించారు. హర్షవర్ధన్ ప్రధాన అంతర్రాష్ట్ర పెడ్లర్ అని తెలిపారు. 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా( ఓజి కుష్), 44రాఉ బోల్ట్స్, 10వేల రూపాయలు క్యాష్, 6మొబైల్స్, 2ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ మెటీ-రియల్స్ సీజ్ చేసామని తెలిపారు. మొత్తం పట్టు-బడ్డ డ్రగ్ వాల్యూ 1.40కోట్లు- ఉంటుందని వెల్లడించారు. స్నాప్ చాట్, వివిధ యాప్స్ ద్వారా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నారు. చదువుకున్న యువత ఎక్కువగా మత్తుపదార్థాలకు అలవాటు- పడుతున్నారు.. పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాం.. పోలీసులు కంట్రోల్ చేస్తున్నారు.. నిందితుడు హర్షవర్ధన్ ఒక్కో రోజే 10లక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సక్షన్ యాప్ ద్వారా బదిలీ చేసాడు.. డిటిడిసి కొరియర్ ద్వారా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు.. ఇందులో హవాలా ఆపరేటర్స్, క్రిఎ÷-టో కరెన్సీ ప్రమేయం ఉంది. నిందితుడు హర్షవర్ధన్ శ్రీవాస్తవ

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

### ● 7వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం

### ● సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక జెఎసి




**హైదరాబాద్,ఏప్రిల్29:** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టిసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

# కాంగ్రెస్‌పై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సరికాదు

### ● చరిత్ర తెలుసుకుని మాట్లాడాలన్న ఎంపి చామల



**హైదరాబాద్,ఏప్రిల్29:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పాక్ పై ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లండి అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎంపీ చామల మాట్లాడుతూ.. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలు ఉప ముఖ్యమంత్రిని చేసినపుడు నాయకుడు అనేవాడు ఆలోచించి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ, భారతదేశాన్ని కాపాడే పార్టీ. నరేంద్ర మోడీని ప్రసన్నం చేసుకోవాలి అనుకుంటే,భారత ప్రధానమంత్రి నివాసం) లో డ్యాన్స్ వేసుకుంటూ కూర్చోవాలి. లేకుంటే రాజకీయాలు మానేసి, రెండు సినిమాలు తీసి నరేంద్ర మోడీని ప్రసన్నం చేసుకోవాలని ఎద్దేవ చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మా మనోభావాలు, ప్రజల, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడవద్దు. మీ నాయకుని లెక్క కుల మతాల మధ్య చిచ్చు పెట్టట్లేదని అన్నారు. నిజంగా నిలదీయాలి అంటే మీ నాయకుడినే నిలదీయాలని ఎంపి అన్నారు. నలుగురు వచ్చి కాల్చిపోతే మీరు పిట్ట కథలు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. పవన్ కళ్యాణ్ అడగవలసింది.. నలుగురు ముష్కరులు 28 మందిని చంపితే వారం

## కార్మికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టి నిర్లక్ష్యం చేస్తున్న రామగుండం-5 ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు!

**వాహనాల్లో అధిక లోడ్ - నిర్వహణ లోపం - అధికారుల అలసత్వం**

**ఓవర్లోడు చేస్తూ నిబంధన ఉల్లంఘించిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి - బూరుగు వంశీకృష్ణ**



**29ఏప్రిల్ న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** రామగుండం-5 ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఓబీ (ఓవర్ బర్డెన్) రిమూవల్ వర్క్ తొలగింపు పనులకు వినియోగిస్తున్న భారీ వాహనాలు ప్రభుత్వం నిర్ణయించిన భద్రతా ప్రమాణాలు మరియు రవాణా నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయి. ఈ వాహనాలు అత్యధికంగా ఓవర్‌లోడ్ మోస్తుండటంతో పాటు, వాహనాలకు తగిన నిర్వహణ లేకుండా పనిచేస్తుండటం గమనార్హం. ఈ విధమైన ఓవర్‌లోడ్, బ్రేకులు పనిచేయని స్థితి, ఇప్పటికే ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో కొన్ని ప్రమాదాలు సంభవించి, కార్మికులు గాయపడిన సంఘటనలు ఎన్నో నమోదయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం ప్రాజెక్టు అధికారుల మౌనం ప్రశ్నార్థకం!ప్రాజెక్టు అధికారులు, వాహనాల పరిస్థితిని తెలిసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనాల నిర్వహణ, లోడ్ పరిమితి, డ్రైవింగ్ నిబంధనలు లాంటి అంశాల్లో కనీస జాగ్రత్తలు పాటించకుండా ప్రాజెక్టులో రవాణా జరుగుతోంది. దీని కారణంగా రోజురోజుకూ ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. అని రామగుండం మోటర్ ఇన్స్పెక్టర్ కి సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ ఫిర్యాదు చేయడం జరిగినది. **ప్రజల డిమాండ్:**ప్రాజెక్టులో పని చేసే కార్మికులు, స్థానిక గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. వీరి డిమాండ్లు:

ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో వాహనాలపై తక్షణ తనిఖీలు జరపాలి

ఓవర్‌లోడింగ్ చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

వాహనాల నిర్వహణను తప్పనిసరిగా పాటించేలా కఠిన నిబంధనలు అమలు చేయాలి

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రాజెక్టు అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

భవిష్యత్తులో ఈ తరహా ప్రమాదాలు జరుగకుండా మైన్స్ భద్రతా శాఖ, , లేబర్ డిపార్ట్మెంటు సంయుక్త తనిఖీలు నిర్వహించాలి ప్రజల ప్రాణాలకు విలువ ఉందా లేదా?ప్రతిరోజూ వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా నడిచే పరిస్థితి కొనసాగితే, ఎప్పుడైనా ప్రాణహానికీ దారి తీసే ప్రమాదం ఉంది. అపరిష్కృతంగా వదిలేస్తే ఇది మానవ తప్పిదం కాకుండా, అధికారుల వల్ల జరిగిన హత్యగా భావించాల్సి వస్తుంది

## ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకుఉమ్మడి కల్వచర్లలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం



**29ఏప్రిల్ న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్:**
ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమం రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా కల్వచర్ల మెయిన్ రోడ్డు నుండి కురుమపల్లె మీదుగా లొంకకేసారం వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. మహాత్మా గాంధీ, డా. బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగిరి మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా భాగస్వామ్యమై పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీలు ఆరెల్లి దేవక్క కొమరయ్య, కొరుకొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, రామగిరి మండల ఓబిసి అధ్యక్షులు బండారు సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, కొట్టే సందీప్, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, కాటం సత్యం, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, నాయకులు పెద్ది సమ్మయ్య, మట్ట రాజ్ కుమార్, పుల్లెల కొమరయ్యలతోపాటు ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, నాంసాని సందీప్ యాదవ్, చొప్పరి రాజయ్య, రొడ్డ భద్రయ్య, రొడ్డ సంపత్, రేండ్ల కృష్ణమూర్తి, ఆసం రాజు, మేకల మారుతి, బోయిన కొమురయ్య, రాజయ్య, బూడిద రాజేందర్, ఇరుగురాల రమేష్, కొట్టె నాగరాజు, బండి సంపత్, టి. కే.స్వామి, గొట్టెముక్కుల మల్లేష్, దాసరి మనోజ్, ఆర్ల శ్రావణ్, పడాల ప్రసాద్, సూరం లక్ష్మీనారాయణ, గెల్లు పర్వతాలు, మిట్టపల్లి మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్లో మంత్రి సీతక్కతో భేటీ అయిన భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్29:** ఆపరేషన్ కగార్ ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన ప్రతినిధులు తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్కను కోరిన ప్రతినిధులు వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తున్నటంతో ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి తెలిపిన ప్రతినిధులు ఆపరేషన్ కగారును తక్షణం నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున



ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని పేర్కొన్న ప్రతినిధులు ఆపరేషన్ కగారు నివారణకు కృషి చేయాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన ప్రతినిధులు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కమంత్రి సీతక్కఆది వాసీల ప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలి శాంతియుత వాతా వరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యం గా ఉండాలి. తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలిమధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగం లోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయి అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయి ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయిఅందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలిబల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నాను ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దు ఆ జాతి బిడ్డగా ఆది వాసులకు అండగా నిలుస్తానుఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారుమావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలిరెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయి

# ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క రియాక్షన్

**వరంగల్, ఏప్రిల్ 29 :**మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగలవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతం లోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు



అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ బృందం కలిసింది. కాగాతెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీవల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు..

# అనారోగ్యానికి గురైన వారికి ఎల్ఓసి తో ఆసరాగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

**ఆపదలో అన్న అంటే నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు గారు...**
**దీనజనులకు జన బాంధవుడిలా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు గారు..**
**సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు....**







**హనుమకొండ జిల్లా....** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65, 66వ డివిజన్ల మరియు హసన్పర్తి మండల పరిధిలో గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 63 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 23లక్షల 03వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు పంపిణీ చేశారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-...పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.... సిఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు...అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు..

గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు..వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు...

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు అయ్యాల రామిరెడ్డి, కనపర్తి కిరణ్ మరియు డివిజన్ల మరియు హసన్పర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....

# నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 29 :**ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి,ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు ప్రస్తుతం వేసవికాలం అయినందున ప్రజలు సెలవులపై వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున, సురక్షితమైన చర్యలు తీసుకొనే విధంగా ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల పై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను





నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్‌ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్ , డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్,సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్,సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్స్ ఏజన్సీ ఆటో డ్రైవర్ కు విద్యుత్ షాక్..!

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 29** మంగపేట మండలంలోని మల్లూరులో మంగళవారం ఓ విద్యుత్ షాక్ ఘటన కలకలం రేపింది. అంగన్‌వాడీ కేంద్రాలకు వారంలో రెండు సార్లు గుడ్లు సరఫరా చేసే ఏజన్సీకి చెందిన డ్రైవర్ నవీన్ అనే వ్యక్తి ఈ ప్రమాదానికి గురయ్యాడు. హన్మకొండకు చెందిన నవీన్, మల్లూరులోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు గుడ్లు సరఫరా చేసిన అనంతరం, తిరుగు ప్రయాణంలో శ్రీశంభు లింగేశ్వరస్వామి ఆలయం రోడ్డులో ఆటోను ఆపి మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. వీధి లైట్ల కోసం ఏర్పాటు చేసిన ఎంసీబీ విద్యుత్ లైన్, కంచెకు ఉన్న ఫెన్సింగ్ వైర్‌కు తగిలి ఉండడంతో నవీన్ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి మంగపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం ఆయన్ను ఏటూరు నాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. నవీన్ పరిస్థితి ప్రస్తుతం సీరియస్‌గా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై స్పందించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, గుడ్ల సరఫరాదారుడి పరిస్థితిపై ఆరా తీస్తున్నామని తెలిపారు”



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నీలంతోగు గుత్తి కోయ గూడెంకు క్యాన్లతో తాగునీరు సరఫరా

**ఎంపీ ఓ జాల శ్రీధర్ రావు**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 29(** :తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలో దట్టమైన అడవి ప్రాంతంలో గల నీలంతోగు అనే గుత్తి కోయ గూడెం నికి మంగళ వారం మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ) జాల శ్రీధర్ రావు 36 గుత్తి కోయ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రెండు వాటర్ క్యాన్ల చొప్పున మొత్తం 72 మినరల్ వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. వాటర్ క్యాన్లు అయిపోగానే సమాచారం అందిస్తే వెంటనే ట్రాక్టర్ ద్వారా మళ్ళీ మినరల్ వాటర్ అందిస్తామని తెలిపారు. ఎండలు తీవ్రంగా కొడుతున్న సందర్భంగా అక్కడ నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మంచినీటి సరఫరా మంచినీటి క్యాన్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు తెలియజేశారు. మంచినీటి సమస్య తీర్చినందుకు అక్కడి గుత్తి కోయ ఆదివాసీలు మహిళలు పిల్లలు అధికారులకు, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఓ శ్రీధర్ రావు వెంట మేడారం పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.ద

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళకు తీవ్ర గాయాలు



**మియాపూర్, ఏప్రిల్ 29 :** రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని మహిళ గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మదీనాగూడ మైత్రి కమాన్ వద్ద ఒక డీసీఎం (టీఈ089028) (హెరిటెజ్ పాల వ్యాన్ ) గల డ్రైవర్ అ జాగ్రత్తగా అతి వేగంగా నడిపి గుర్తు తెలియని మహిళ(45) ను ఢీ కోట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురి కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారించగా గతకొన్ని రోజులుగా భిక్షటన చేస్తూ రోడ్డు పక్కనే ఉన్నట్లు తెలిసింది. వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పోందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం : కొండా విజయ్.



**కూకట్ పల్లి, ఏప్రిల్ 29, :** వేసవి తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కొండా విజయ్ అన్నారు. దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్ధంగా మంగళవారం కె.పి.హెచ్.బి లోని భాగ్యనగర్ కాలనీలో రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్డ్ మాన్‌గా కొండా విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండా విజయ్ మాట్లాడుతూ మరెన్నో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ వేసవి కాలం మొత్తం పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, శ్రీనివాస్ యాదవ్, హరికుమార్, హరికృష్ణ, సతీష్ నాయుడు, బుల్లెట్ రవి, రవీందర్, రాకేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను ఆపాలని రేపు ములుగులో శాంతి ర్యాలీ

**తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 29** తాడ్వాయి కర్రెగుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారును ఆపాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు నిర్వహించాలని ఆదివాసి, దళిత, గిరిజన, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రేపు ములుగులో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దుల్లో గల కర్రెగుట్ట యుద్ధక్షేత్రాన్ని తలపిస్తుందన్నారు. సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయానక వాతావరణంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు సేకరించుకోలేని దీన స్థితిలో, వారికి వారే చనిపోయే స్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన చెందారు. వేలాది సాయిధ పోలీస్ బలగాలు తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం దాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. అడవి ప్రకృతి కనీసం పదను అంబానీ ఆధానీలకు అప్పజెప్పే కుట్టల్లో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కర్రెగుట్ట ప్రాంతం నుంచి పోలీసు బదులు వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులను వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగారును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సూచించారు. మావోయిస్టు పార్టీ ఇటీవల కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు ఆపి, తక్షణమే మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకుల, గిరిజన సామాజిక వేదక నాయకులు, ములుగు జిల్లా సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం

**నార్త్ జోన్ ఎసిపి జి. శంకర్ రాజు.**





**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 29,** :డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని నార్త్ జోన్ ఎసిపి జి శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్. సి.వి. ఆనంద్ , ట్రాఫిక్ జాయింట్ సి.పి.డి. జోయెల్ డేవిస్ ఆదేశాల మేరకు శుక్రవారం సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు , నివారణ అనే అంశంపై మారేడిపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లోని అగ్నివీర్ సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో అగ్ని వీరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతిఒక్కరి బాధ్యత. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. మోటార్ వెహికల్ చట్ట ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 119/177 , 184 ప్రకారం శిక్షార్హమైనది లేదా FIR U/s 281 BNS%కింద ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ. 1,000 జరిమానా లేదా రెండూ విధిస్తారన్నారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ,రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ఎప్పుడు ప్రమాదకరం అన్నారు.ఈ కార్యక్రమములో సుమారు 300 మంది అగ్నివీర్ సిబ్బంది , లెఫ్టినెట్ కల్నల్ ఏడీ శర్మ, సబ్ మేజర్ బీఎల్ బోర్కర్ , మారెడ్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భాస్కర్, ఎస్ఐ శ్రీధర్, వెంకట ప్రసాద్ ఇతర సిబంది పాల్గొన్నారు


# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో కదిలించాలి



**రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్.**











**కూకట్ పల్లి, ఏప్రిల్ 29, :** ఉగ్రవాదాన్ని కూకటివెళ్లతో కదిలించాలని రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడంపై రాందేవ్ రావు ఆసుపత్రి , కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ దమనకాండను తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాదాన్ని దేశం నుండి నిర్మూలించాలంటూ ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, పలువురు ప్రముఖులు కోరారు. ఈ కార్యక్రమానికి రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం చుట్టారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఉగ్రవాదం మానవత్వానికి వ్యతిరేకమని. మతాలు వేర్వేరు అయినా మనమంతా భారతీయులమే అన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, మానవత్వ విలువలను పాటించాలన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారికి దేశంలో స్థానం ఉండదన్నారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ డా. కమలాకర్ మాట్లాడుతూ, "దేశ రక్షణ వ్యవస్థ మరింత బలపడాలంటే, సైనికులకు ప్రత్యేక అధికారాలు కల్పించాలి. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి పారేయాలన్నారు. డా. ఛాయాదేవి మాట్లాడుతూ ఉగ్రవాదం దేశ శాంతి భద్రతలకు ప్రమాదకరమని, ఇది సామాజిక సంఘటనా వ్యవస్థను దెబ్బతీస్తోందన్నారు. కుముదిని దేవి కాలేజ్ సీఈఓ డా. యోబు మాట్లాడుతూ ఏ మతం అయినా హింసను ప్రోత్సహించకూడదు. మానవత్వం అన్నదే మతంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సీనియర్ సభ్యురాలు శిరీష అంబల్ల మాట్లాడుతూ మతాలు వేర్వేరు అయినా మనుషులంతా ఒక్కటే. దేశాన్ని విభజించే విధంగా ఎవ్వరూ ప్రవర్తించకూడదన్నారు. 75 అడుగుల జాతీయ జెండాను చేతబట్టి ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు ర్యాలీ చేపట్టి ఉగ్రవాదాన్ని ఖండించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన అమాయకుల ఫోటోల ఎదుట కొవ్వొత్తులు వెలిగించి మౌన ప్రార్ధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పన్నుల విధానంతో ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామాన్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జివిస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జి వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఎ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జివిస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్ధం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్‌టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు

విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యులు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జివిస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జివిస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !



ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళు ్లగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ది రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్చిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి.




# పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

- సభలను అత్యవసరంగా సమావేశ పర్చండి
- మోడీకి కాంగ్రెస్ అగ్రనేతల లేఖ



**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పా టు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఎల్లప్పుడూ కలిసి నిలబడతామని చూపించాలని లేఖలో రాహుల్ కోరారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణా లు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత పార్లమెంటు సాక్షిగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని లేఖలో తెలిపారు. కాగా.. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తర్వాతి రోజు సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తాము మద్ద తుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ- సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత జరిగిన అఖిల పక్ష సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు- అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. ఆ సమావేశంలో భారత ప్రభుత్వం చేపట్టే చర్యలన్నింటికీ మద్దతుగా ఉంటామని, వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అయితే ఆ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు. టు-వంటి ముఖ్యమైన సమావేశానికి ప్రధాని మోదీ వచ్చి అక్కడ జరిగిన సంఘటనలను వివరించి ఉంటే బాగుండేదని, ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ పార్లమెంటు- సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎంసీ నేత సుధీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ దాడి ఘటన భద్రతా లోపాలను చూపిస్తోందని.. ఈ క్రమంలో భద్రతా లోపాలు ఎందుకు జరిగాయి.. వాటిని ఏ విధంగా సరిచేస్తున్నారు అనే దానిపై ప్రధాని మోదీ జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు.

# నేడు అక్షయ తృతీయ పుణ్యతిథి

**- శుభకార్యాలకు మంచిదని పండితుల ఉవాచ**

**తిరుమల,ఏప్రిల్29:** అక్షయమంటే క్షయం కానిది. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చింది.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనదిగా పరిగణిస్తాయ. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని పొందడానికి గొప్ప అవకాశాన్ని కూడా ఇస్తుందని పండితులు చెబుతారు. అయితే, లక్ష్మీదేవి కటాక్షం దక్కాలంటే ఆమెకు ఇష్టమైన మంచి పనులనే చేయాలి. అక్షయ తృతీయ నాడు విష్ణువు, లక్ష్మీ దేవికి ఆచారం ప్రకారం పూజించాలి. అక్షయ తృతీయ రోజున చేసే దానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహారం, బట్టలు, బంగారం, ఆవు, గొడుగు మొదలైన వాటిని దానం చేస్తే చాలా శుభప్రదం అంటారు. చేపట్టిన పనులు విజయవంతమై ఫలవ ంతమైనదిగా జీవితంలో ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏదైనా కొత్త పని చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. కొత్తగా ఆస్తి లేదా ఇంకేదైనా కొనేందుకు, ఎక్కడైనా పెట్టుబడి పెట్టేందుకు అక్షయ తృతీయ అనుకూలమైన రోజుగా భావిస్తారు.ఈ రోజున బంగారం, వెండి, వాహ నం, ఇల్లు లేదా భూమిని కొంటే శుభం కలిగి అదృష్టం నడిచొస్తుందని భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ



# అడ్డూఆపూ లేని అవినీతి!

అవినీతిపై ప్రభుత్వాల పోరాటం ఎప్పుడు మొదలైందో తెలియదు గానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా, ఆ పోరాటం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. పుట్టలకొద్దీ వెలుగుచూస్తున్న అవినీతిపరుల బాగోతాన్ని చూస్తుంటే, మన నేతల చేతలు మాటలకే పరిమితమవుతున్నాయని అనిపించకమానదు. పత్రికల్లో పతాక శీర్షికలకు ఎక్కుతున్న అవినీతిపరుల నిర్వాకాన్ని చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మొన్నటికి మొన్న వందకోట్ల అవినీతి తిమింగలాన్ని అవినీతి నిరోధక శాఖ అరెస్ట్ చేసిందన్న వార్త తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పర్యవేక్షించిన ఓ ఉన్నతాధికారిపై ఎసిబి జరిపిన దాడుల్లో దాదాపు వంద కోట్ల రూపాయల విలువైన అక్రమాస్తులు బయట పడ్డాయి. సదరు మహాశయుడు భారీయెత్తున పొలాలు, విల్లాలు, నగానట్రా సమకూర్చుకున్నట్లు వెల్లడైంది. సోదాలు ఇంకా జరుగుతున్నందున ఈ ఆస్తుల విలువ ఎంతకు చేరుతుందో అంచనా వేయలేం.ఈ కేసులో నిజానిజాలు ఎలా ఉన్నా, పత్రికల్లో వచ్చిన ఈ వ్యవహారాన్ని చూసి, ఈ దేశంలో అవినీతి ఎప్పుడు అంతమవుతుందోనని సామాన్య జనం నిట్టూర్పు విడిచి ఉండవచ్చు. కానీ, అవినీతికి చిరునామాగా మారిన రాజకీయ వ్యవస్థ మారనంతకాలం అవినీతిని దేశంనుంచి పారదోలడం అత్యాసే అవుతుందని మాత్రం ఘంటాపథంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చుమీరుతున్న అవినీతి గురించి సర్వోన్నత న్యాయస్థానం సైతం పలు సందర్భాల్లో ఆందోళన వెలిబుచ్చినా మన నాయకమ్మన్యులలో చలనం మాత్రం కలగడం లేదు. పటుతరమైన చట్టాలు చేసి, అవినీతిపై ఉక్కుపాదం మోపి అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన రాజకీయ నేతలే కాసులకు కక్కుర్తిపడి, దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారు. అవినీతిని అరికడతామంటూ ప్రతినలు పలికే నేతలు ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తించడం దౌర్భాగ్యం కాక మరేమిటి? అవినీతి కేసులలో ఇరుక్కుని బెయిల్ పై బయటకు వచ్చినవారే అక్రమాలను అరికడతామంటూ ప్రగల్భాలు పలుకుతుంటే నమ్మడం ఎలాగంటూ సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీయే ఒక సందర్భంలో ఆక్రోశం వెలిబుచ్చారంటే రాజకీయాలు నైతికంగా ఎంతగా పతనమయ్యాయో అర్థం చేసుకోవచ్చు.లోక్‌సభకు కొత్తగా ఎన్నికైనవారిలో 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆ మధ్య అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫారమ్స్ సంస్థ చేపట్టిన అధ్యయనంలో తేలడం



ఇందుకు మరో ఉదాహరణ. ఆ మాటకొస్తే, అవినీతిని అరికట్టేందుకు మనకు ఉన్న సంస్థలు, చట్టాలు బోలెడు. అవినీతి నిరోధక శాఖ, కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలు, అవినీతి నిరోధక చట్టం, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్, ప్రజావేగుల చట్టాలు, సమాచార హక్కు చట్టం వంటివి అనేకం ఉన్నా, అవినీతి అణువైనా తగ్గకపోవడానికి కారణాలు అనేకం. దర్యాప్తు సంస్థలు ఎంతో శ్రమించి అవినీతిపరులను గుర్తించి అరెస్టు చేస్తున్నా, ఆయా కేసులలో శిక్షపడుతున్నది కొద్దిమందికి మాత్రమేనంటే ఆశ్చర్యం కలుగకమానదు. చట్టాలలోని లొసుగులు, న్యాయస్థానాల్లో ఏళ్లూపూళ్లూ పడుతున్న విచారణ, సరైన సాక్ష్యాధారాలు చూపలేకపోవడం వంటివి ఇందుకు కొన్ని కారణాలుగా చెప్పుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే జనాభాతో కిటకిటలాడే ఆసియా దేశాలలో అవినీతి మరీ పెచ్చరిల్లిపోతోంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన ర్యాంకుల్లో మొత్తం 180 దేశాల జాబితాలో భారత దేశానిది 96వ స్థానం. ఈ ర్యాంకు ఏ ఏటికాయేడు అంతకంతకు దిగజారిపోతూ ఉండటం మరీ సిగ్గుచేటు. ఇక పాకిస్తాన్ వంటి దేశాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ప్రపంచవ్యాప్తంగా ఏటా ట్రిలియన్ డాలర్లు అవినీతిపరుల ఖాతాల్లోకి చేరుతోం దంటూ ఆ మధ్య ఐక్యరాజ్య సమితి సైతం ఆందోళన వెలిబుచ్చింది. అవినీతికి అడ్డుకట్ట వేయగలిగితే ప్రభుత్వాలకు మరింత ఆదాయం సమకూరుతుంద నడంలోనూ, ప్రజల జీవితాలు మెరుగుపడతాయనడంలోనూ సందేహం లేదు.అయితే పిల్లిమెడలో గంట ఎవరు కడతారన్నదే ప్రశ్న.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అమరావతి ఆహ్వానపత్రిక చూశారా





**అమరావతి:**రాజధాని అమరావతి పునః నిర్మాణ పనులు ప్రారంభం సందర్భంగా ఏపీ ప్రభుత్వం అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తోంది. పునః నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శంకు స్థాపన చేయనుండటంతో ప్రత్యేక ఆహ్వాన పత్రికలు రూపొందించింది. చూడచక్కని డిజైన్లతో రూపొందించిన ఈ ఆహ్వాన పత్రి కను అతిథులకు ప్రత్యేకంగా పంపుతు న్నారు. ఏపీ జీఏడీ అధికారులు అమరావతి ఆహ్వానపత్రిక పంపిణీని పర్యవేక్షిస్తున్నారు. ఏపీ కలల రాజధాని అమరావతి పునఃనిర్మాణానికి సంబంధించి రూపొందించిన ఆహ్వానపత్రిక ఆన్ లైన్ లో వైరల్ అవుతోంది. గత పదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిన ఏపీ దశ, దిశ తిరుగుతుందనేదానికి సంకేతంగా ఈ ఆహ్వాన పత్రికను డిజైన్ చేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్లతోపాటు రాజధాని అమరావతి స్థూపం, అమరావతి నగర ఊహాచిత్రంతో ఆహ్వానపత్రిక తయారు చేశారు.రాజధాని రైతులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఈ ఆహ్వాన పత్రికలను పంపుతున్నారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పునఃనిర్మాణ పనులు ప్రారంభమవుతున్న విషయం తెలిసిందే. సుమారు లక్ష కోట్ల రూపాయల నిధులతో వివిధ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు.ప్రధాని పర్యటనకు సమయం దగ్గరపడుతుండటంతో ఏపీ ప్రభుత్వం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. శంకుస్థాపన అనంతరం సుమారు 5 లక్షల మందితో సభ నిర్వహించాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. మే 2న తిరువనంతపురం నుంచి మధ్యాహ్నం 12.40 గంటలకు బయలుదేరనున్న ప్రధాని మధ్యాహ్నం 2.50 గంటలకు విజయవాడలోని గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్ లో అమరావతికి చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.45 వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మొత్తంగా ప్రధాని గంట 15 నిమిషాలు అమరావతిలో గడుపుతారు.

## పీఎస్సార్ ను అస్సలు వదిలేదేలే ఏపీపీఎస్సీ అవినీతిపై మరో కేసు



**హైదరాబాద్:**సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు చుట్టూ ప్రభుత్వం ఉచ్చు బిగిస్తోందా? అనే అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. సినీ నటి కాదంబరి జెత్వాని కేసులో ప్రస్తుతం రిమాండు ఖైదీగా ఉన్న పీఎస్సాఆర్ పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. గతంలో ఆయన ఏపీపీఎస్సీ చైర్మనుగా ఉండగా గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలకు పాల్పడ్డారని తాజాగా పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై కేసు నమోదుకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం విచారణ బాధ్యతను ఓ సీనియర్ అధికారికి అప్పగించాలని చూస్తోందని చెబుతున్నారు.ప్రస్తుతం సినీ నటి కాదంబరి జెత్వానిని అక్రమంగా అరెస్టు చేశారనే అభియోగాలతో పీఎస్సాఆర్ ఆంజనేయులును అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన రిమాండు ఖైదీగా విజయవాడ జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే గత ప్రభుత్వం పెద్దలకు అత్యంత సన్నిహితంగా మెలిగిన పీఎస్సాఆర్ ను అంత తేలిగ్గా విడిచిపెట్టకూడదని ప్రభుత్వంపై ఒత్తిడి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.గత ప్రభుత్వంలో టీడీపీ నేతలను వేధింపులకు గురిచేసిన పీఎస్సాఆర్ పై ఉన్న పెండింగు కేసులను తిరగదోడాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతున్నట్లు చెబుతున్నారు. ఆయనపై జెత్వానీ కేసుతోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసు కూడా ఉంది. అదేవిధంగా తాజాగా ఏపీపీఎస్సీ అవినీతి కేసు నమోదు చేసి ఏసీబీకి అప్పగించాలని చూస్తున్నారని అంటున్నారు.తాజా పరిణామాలు పరిశీలిస్తే పీఎస్సారును మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, సినీ నటుడు పోసాని మాదిరిగా వరుస కేసుల్లో అరెస్టు చూపించి, కొన్నాళ్లు జైలులోనే ఉంచే ప్లాన్ ప్రభుత్వం అమలు చేస్తుందా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. జెత్వానీ కేసులో పోలీసు కస్టడీలో ఉన్న పీఎస్సార్ ఆంజనేయులు దర్యాప్తునకు సహకరించడం లేదని విచారణాధికారులు చెబుతున్నారు. దీంతో ఆయనను మళ్లీ కస్టడీకి కోరతారా? లేక రిమాండుకు తరలించి మరో కేసులో అరెస్టు చూపిస్తారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## కెమెరాలో రికార్డయిన వేధింపుల ఘటన



**హైదరాబాద్:**ఇటీవల కాలంలో మహిళలు ఆన్‌లైన్‌లో వేధింపులకు గురవుతున్న ఘటనలు పెరుగు తున్నాయి. అయితే, కొందరు ధైర్యంగా వా టిని ఎదుర్కొం టున్నారు. తాజాగా, ఓ ఇన్ఫ్లు యెన్సర్ తనను వేధించిన వ్యక్తికి ఊహించని విధంగా బుద్ధి చెప్పిన వీడియో వైరల్ అవుతోంది.సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ మాన్సీ సురవాసే ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ షేర్ చేసింది. ఆమె తన అపార్ట్‌మెంట్ భవనంలో రీల్ తీస్తుండగా జరిగిన వేధింపుల దృశ్యాన్ని వీడియో తీసింది. ఎరుపు రంగు స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించిన మాన్సీ, మెట్లపై తన లుక్ సరిచేసుకుంటుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్దకు వచ్చాడు.గులాబీ, తెలుపు రంగు చారల టీ-షర్ట్, నీలం రంగు ప్యాంటు ధరించిన ఆ వ్యక్తి మెట్లు ఎక్కుతుండగా, మాన్సీ మర్యాదగా పక్కకు జరిగింది. అయితే, అతను కేవలం దాటి వెళ్ళకుండా ఆమెను అసభ్యకరంగా టచ్ చేశాడు. వెంటనే రియాక్ట్ అయిన మాన్సీ అతన్ని నిలదీసి గట్టిగా చెంప చెల్లుమనిపించింది. ఆ దృశ్యం కెమెరాలో రికార్డయింది.

## ఏఎస్పీని కొట్టబోయిన సీఎం తీవ్ర దుమారం



**కర్ణాటక:**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరో వివాదంలో చిక్కుకున్నారు. సోమవారం బెళగా విలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో భద్రతా వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డ్యూటీలో ఉన్న అడిషనల్ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ నారాయణ్ భారమణిపై చేయి చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సిద్ధరామయ్య తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బెళగావిలో జరిగిన కాంగ్రెస్ ర్యాలీ సందర్భంగా కొందరు బీజేపీ కార్యకర్తలు నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఇది చూసిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర అగ్రహానికి లోనయ్యారు. వేదికపై ఉన్న నారాయణ్ భారమణిని పిలిచి, భద్రతా లోపంపై ప్రశ్నించారు. కోపంతో ఊగిపోయిన సిద్ధరామయ్య పోలీసు అధికారిపై చేయి ఎత్తబోయారు. అయితే, అధికారి వెనక్కి జరగడంతో ఆయన చేయి తగల్లేదు. లక్షలాది మంది సమక్షంలో జరిగిన ఈ ఘటన కలకలం సృష్టించింది.

## రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడి ఎంత దోచుకెళ్లారంటే




**అనంతపురం:**ఆంధ్రప్రదేశ్‌లోని అనం తపురం జిల్లా గుత్తి దారుణ ఘటన చోటు చేసు కుంది. నిజామాబాద్-తిరుపతి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడి జరిగింది. ఆగి ఉన్న రైలులోకి ఐదుగురు దుండగులు చొరబడి ప్రయాణీకుల వద్ద నగదు, బంగారంతో పాటు విలువైన వస్తువులను సైతం ఎత్తుకెళ్లడం సర్వత్రా కలకలంగా మారింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడీ జరిగింది. సోమవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని ప్రయాణికులు చెబుతున్నారు. అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు లైన్‌క్లియర్ చేసేందుకు గుత్తి శివారులో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారు. అయితే ఆ సమయంలో అప్పటికే అక్కడ మాటువేసిన ఐదుగురు దుండగులు రైలులోకి చొరబడ్డారు. ప్రయాణికుల వద్ద నుంచి బంగారం, నగదుతో పాటు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లినట్టు తెలుస్తోంది. మొత్తం పది బోగీల్లో దోపిడీకి పాల్పడ్డట్టు సమాచారం.ఇక సంబంధిత ఘటనపై 20 మంది బాధితులు తిరుపతి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రూ.13 వేల కోట్లకు పైగా మోసం ఛోక్సీకి బెల్జియం కోర్టులో ఎదురుదెబ్బ



**పంజాబ్ :**పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను దాదాపు రూ.13 వేల కోట్లకు పైగా మోసం చేశారని 2018లో ఆరోపణలు వెల్లువెత్తిన అనంతరం ఛోక్సీ.. ఆంటిగ్వా - బార్బుడాకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఛోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకున్నాడని చెబుతున్నారు. ఈ సమయంలో అతడిని బెల్జియం పోలీసులు అదుపులోకి తీసుకోగా.. తాజాగా కోర్టులో షాక్ తగిలింది.అవును... ఆర్థిక నేరగాడు మొహుల్ ఛోక్సీ ని బెల్జియం పోలీసులు ఇటీవల అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో... తన అరెస్టుని ఛోక్సీ బెల్జియం కోర్టులో సవాల్ చేశారు. అయితే.. న్యాయస్థానంలో అతడికి ఎదురుదెబ్బ తగిలింది. అతని పిటిషన్ పై తాజాగా విచారణ జరగ్గా.. కోర్టు కేసును వాయిదా వేసింది. తదుపరి విచారణ ఎప్పుడుంటుంది అనేది తెలియాల్సి ఉంది.ఈ పిటిషన్ లో ఛోక్సీ.. బెల్జియ పోలీసు అధికారులపై పలుమార్లు ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా.. తన ప్రాథమిక హక్కులకు అధికారులు భంగం కలిగించారని ఆరోపించినట్లు తెలుస్తోంది. ఇక.. గత వారం ఛోక్సీ తన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు దాన్ని తిరస్కరించింది.కాగా.. ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఛోక్సీ బెల్జియం పౌరుడు అయిపోగా, నీరవ్ మోడీ లండన్ లో ఆశ్రయం పొందాడు. ఈ క్రమంలో ఛోక్సీ.. బెల్జియం దేశ జాతీయురాలైన తన సతీమణి ప్రీతి సాయంతో 2023 నవంబర్ లో అతడు బెల్జియం రెసిడెన్సీ కార్డును పొందినట్లు చెబుతున్నారు. మరోపక్క భారత్ ను వదిలిపోయిన తర్వాత తనను హంగేరీకి చెందిన బార్బరా జబారియా అనే మహిళ ట్రాప్ చేసిందని మొహుల్ ఛోక్సీ ఆరోపించిన సంగతి తెలిసిందే! తనను అరెస్ట్ చేసే దిశగా భారత్ ఓ వ్యూహాన్ని రచించిందని.. అందులో భాగంగానే ఈ బార్బరా అనే మహిళను తనపైకి ప్రయోగించిందని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా... తొలుత తనవద్దకు తెలియని వ్యక్తిగా వచ్చిన బార్బరా.. అనంతరం క్లోజ్ ఫ్రెండ్ గా మారిందని, తనను డిన్నర్ లకు ఆహ్వానించే వరకూ తమ ఫ్రెండ్ షిప్ వెళ్లిందని.. ఈ క్రమంలోనే తనను కిడ్నాప్ చేసిన బార్బరా.. తనపై వలపుల వల విసిరిందని.. ఆ విధంగా తాను అరెస్ట్ అయ్యేలా చేసిందని.. దీని వెనుక భారత్ ప్లాన్ దాగి ఉందని ఆరోపించారు!అయితే... ఛోక్సీ ఆరోపణలను బార్బరా తీవ్రంగా ఖండించింది. తాను హంగేరీలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా తనతో పరిచయం పెంచుకునేందుకు ఛోక్సీ తన అసలు గుర్తింపును దాచి పెట్టారని.. ఆ విధంగా తనను అతడే మోసం చేశారని.. అతని కారణంగా తాను ఎన్నో ఇబ్బందులు పడ్డట్లు ఆమె వాపోయారు.

# దాడికి ముందు రెక్కీ ఎన్ఐఏ కి షాకింగ్ వీడియో ఇచ్చిన టూరిస్ట్



**పూణే :జమ్మూకశ్మీర్:**పహల్గాంలో బైసరన్ లోయలో ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఘటనపై భారత సంస్థల దర్యాప్తు చేస్తున్నాయి. ఈ సమయంలో దర్యాప్తు సంస్థలకు పలువురు ప్రత్యక్ష సాక్షులు వాంగ్మూలం ఇస్తున్నారు. ఈ సమయంలో పూణెకు సంబంధించిన ఓ పర్యాటకుడు ఉగ్రవాదుల రెక్కీకి సంబంధించిన వీడియో విడుదల చేశారు.అవును... పహల్గాంలోని లోయల్లో ఉగ్రదాడికి కొన్నాళ్ల ముందు నుంచి ఉగ్రవాదులు రెక్కీ నిర్వహించారనే సందేహాలు తెరపైకి వస్తోన్న నేపథ్యంలో.. ఆ సందేహాలు బలపడుతున్నాయి. ఈ సమయంలో తాజాగా పూణేలో స్థిరపడిన మలయాళ పర్యాటకులు తమ కుమార్తె కోసం చిత్రీకరించిన వీడియోలో ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులు ఉన్నట్లు దృశ్యాలు బయటకు వచ్చాయి.వివరాల్లోకి వెళ్తే... శ్రేజిత్ రమేశన్ ఈ నెల కుటుంబతో కలిసి జమ్మూకశ్మీర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఏప్రిల్ 18న తన భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి బేతాబ్ వ్యాలీకి వెళ్లారు. ఇది పహల్గాంకు సుమారు 7.5 కిలోమీటర్ల దూరంలోనూ, బైసరన్ వ్యాలీకి 10 కి.మీ. దూరంలోనూ ఉంది!ఈ సమయంలో తన కుమార్తె కోసం వీడియో చిత్రీకరించారు. ఆ సమయంలో ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులు ఆ వీడియోలో ఉన్నట్లు కనిపిస్తుంది. అయితే... ఏప్రిల్ 22న బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో.. రమేశన్ బంధువులు, మిత్రులకు ఆయన ఫోన్ చేసి క్షేమసమాచారం కనుక్కొన్నారు.అదే సమయంలో నిందితుల ఊహాచిత్రాలను దర్యాప్తు సంస్థలు విడుదల చేయడం, అనంతరం ఫోటోలు తెరపైకి రావడంతో.. రమేశన్ కు సందేహం వచ్చి బేతాబ్ వ్యాలీలో తాను తీసిన వీడియోలను పరిశీలించారు. ఈ సమయంలో ఆ వీడియోలోని ఇద్దరు వ్యక్తులు.. ఊహాచిత్రాల్లోని ఉగ్రవాదులతో పోలి ఉన్నట్లు గుర్తించారు.దీంతో.. రమేశన్ వెంటనే జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ)ను సంప్రదించారు. అనంతరం ఆ వీడియో క్లిప్ ను వారికి అందజేశారు. ఈ నేపథ్యంలో ఆ వీడియోలోని దృ శ్యాలపై అధికారులు ఫోరెన్సిక్ దర్యాప్తు నిర్వహించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వీడియోలోని దృశ్యాలు నెట్టింట మారాయి.

# కడప ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు కేసు సుప్రీంలో కీలక పరిణామం



**కడప:**మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్య జరిగి దాదాపు ఆరేళ్లు అవుతున్నా, కేసు విచారణ పూర్తి కాకపోవడంపై బాధితులు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసులో ప్రధాన నిందితులకు సహకరించారనే విమర్శలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిగింది. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం కూడా తన అభిప్రాయాన్ని అఫిడవిట్ ద్వారా సమర్పించడంతో అవినాశ్ భవితవ్యంపై సుప్రీం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చర్చనీయాంశమైంది.ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు కోసం సునీతరెడ్డి వేసిన పిటిషనులో ఏపీ ప్రభుత్వ నిర్ణయం కీలకంగా మారనుందని అంటున్నారు. గతంలో ప్రభుత్వం అనుకూలంగా ఉండటంతో అవినాశ్ రెడ్డి అరెస్టు నుంచి తప్పించుకుని, ముందస్తు బెయిల్ తెప్పించుకున్నారని చెబుతున్నారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల్లో అవినాశ్ రెడ్డికి అంత సానుకూలత కనిపించడం లేదని చెబుతున్నారు. వివేకా హత్య కేసును పునర్విచారించాలని, సాధ్యమైనంత వేగంగా నిందితులను శిక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పట్టుదల చూపుతున్నారని చెబుతున్నారు. దీంతో ఎంపీ అవినాశ్ రెడ్డికి వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.ఈ పరిస్థితుల్లో అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయా? అనే అనుమానమే ఎక్కువగా వ్యాపిస్తోంది. మరోవైపు ఈ కేసు విచారణ జరుపుతునన జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం పదవీకాలం వచ్చే నెలఖరుతో ముగియనుంది. దీంతో ఈ కేసు విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. కొత్త సీజేఐగా ఎంపికైన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు కేసును విచారించే అవకాశాలు ఉన్నాయం టున్నారు.కాగా, కేసు విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాదులు నిందితుడు అవినాశ్ రెడ్డి బెయిలు రద్దు చేయాలని డిమాండు చేశారు. ఆయన బయట ఉంటే సాక్షాలు తారు మారు చేస్తారని, సాక్ష్యులను బెదిరిస్తున్నారని సునీత తరఫు న్యాయవాదులు ఆరోపించారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ పైనా వాదనలు జరిగాయి. సీబీఐ ఎస్పీ రాంసింగ్, పిటిషనర్ సునీత దంపతులపై గతంలో దాఖలైన కేసులో నిజం లేదని, ఎంపీ అవినాశ్ రెడ్డి ఇద్దరు పోలీసు అధికారులతో వీరిపై తప్పుడు కేసు పెట్టించారని సుప్రీంకోర్టుకు నివేదించారు. ఇక పిటిషనర్ సునీత, ఏపీ ప్రభుత్వం తరఫున వాదనలు ముగియడంతో కౌంటర్ దాఖలుకు తమకు సమయం కావాలని ఎంపీ అవినాశ్ రెడ్డి తరఫున లాయర్లు కోరారు. దీంతో కేసు తదుపరి విచారణను జూలై నెలాఖరుగా వాయిదా వేశారు.

# పెగాసస్ వివాదం సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :**పెగాసస్ స్పైవేర్ వ్యవహారంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో 2021లో పెద్ద ఎత్తున పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో వాదనలు విన్న కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది.అవును... దేశ భద్రత, సార్వభౌమత్వాన్ని ప్రభావితం చేసే ఏ నివేదికను బహిర్గతం చేయబోమని సుప్రీంకోర్టు తాజాగా పేర్కొంది. కానీ.. గోప్యత ఉల్లంఘనకు సంబంధించిన వ్యక్తిగత భయాలను ఇది పరిష్కరించవచ్చని సూచించింది. ఇదే సమయంలో... సాంకేతిక కమిటీ నివేదికను వీధుల్లో చర్చకు పత్రంగా మార్చరాదని ధర్మాసనం పేర్కొంది.ఇదే క్రమంలో... ఒక దేశం స్పైవేర్ ను కలిగి ఉండటం తప్పుకాదని అయితే.. మీరు దాన్ని ఎవరిపై ఉపయోగిస్తున్నారనేది ప్రశ్న అని అది పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పౌర సమాజ వ్యక్తిపై స్పైవేర్ ఉపయోగించినట్లయితే దానిని పరిశీలిస్తామని సుప్రీకోర్టు తెలిపింది. ఈ సందర్భంగా స్పైవేర్ అనధికారిక వినియోగాన్ని దర్యాప్తు చేయాలన్న పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది.

ఈ సందర్భంగా... పెహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్థావించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసని.. ఈ సమయంలో మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.ఈ విచారణ సందర్భంగా... పిటిషనర్లలో ఒకరి తరుపున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. యూఎస్ జిల్లా కోర్టు తీర్పు ఉందని సమర్పించారు. వాట్సప్ హ్యాకింగ్ గురించి చెప్పిందని అన్నారు. దీంతో... జూలై 30న ఈ విషయాన్ని విచారిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది!కాగా... ఇజ్రాయెల్ కు చెందిన ఎన్.ఎస్.ఓ. గ్రూపు అనే సంస్థ "పెగాసస్" స్పైవేర్ ను అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. నిఘా కార్యక్రమాల కోసం ఈ స్పైవేర్ ను ఎన్.ఎస్.ఓ పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ ఆధీనలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటుంది. ఈ సమయంలో 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది.ఇందులో భాగంగా... ఈ స్పైవేర్ ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ ఆ కథనంలో పేర్కొంది. ఈ సమయంలో భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలోనే పెఘాసస్ పై విచారణకు సుప్రీం ఆదేశించి, కమిటీని నియమించింది. ఆ కమిటీ నివేదిక రూపొందించింది.

# కెనడాకు కాబోయే ప్రధాని... ట్రంప్ పై అలా





**కెనడా:**కెనడాలో అధికార లిబరల్ పార్టీ మరోసారి అధికారం చేపట్టడం దాదాపు ఖాయమైంది. దీంతో... కెనడా నూతన ప్రధానిగా మార్క్ కార్నీ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన.. భారత్ తో బలహీనపడిన బంధాలు, ట్రంప్ సుంకాల యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు.అవును... కెనడాలో అధికార లిబరల్ పార్టీ విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈ సమయంలో.. నూతన ప్రధానిగా మరోసారి మార్క్ కార్నీ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సమయంలో... మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో పాలనలో గణనీయంగా దెబ్బతిన్న న్యూఢిల్లీ, ఒట్టావా మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో సాధ్యమైన మెరుగుదలను సూచిస్తుందని తెలుస్తోంది.తాజాగా ప్రసంగించిన కార్నీ... ప్రజల్లో విభేదాలు సృష్టించి, విచ్ఛిన్నం చేసి కెనడాను సొంతం చేసుకోవాలని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ భావిస్తున్నారని.. ఆ ఉద్దేశంతోనే అమెరికా సుంకాలు, విలీనానికి సంబంధించిన బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. అయితే... ఎట్టిపరిస్థితుల్లోనూ కెనడియన్లు ఐక్యంగా ఉండాలని.. అమెరికా బెదిరింపులకు భయపడకూడదని అన్నారు.మరోపక్క తన ప్రచారంలో కార్నీ.. భారత్ తో సంబంధాలను పునర్నిర్మించడం ప్రాధాన్యతగా గుర్తించారు. ఇందులో భాగంగా... భారత్ తో సంబంధాన్ని పునర్నిర్మించడానికి అవకాశాలు ఉన్నాయని.. ఆ వాణిజ్య సంబంధం చుట్టూ విలువల ఉమ్మడి భావన ఉండాలని.. తాను మరోసారి ప్రధాని అయితే దాన్ని నిర్మించే అవకాశం కోసం ఎదురుచూస్తానని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.కాగా... 2023 జూన్ లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రేలోని గురుద్వార్ వెలుపల కెనడియన్ పౌరుడు, ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల పాత్ర ఉందని ట్రూడో ప్రభుత్వం సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ ఆరోపణలు భారత్ తీవ్రంగా ఖండించింది. నాటి నుంచి భారత్ - కెనడా సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంతగా దెబ్బతిన్నాయి.మరోపక్క... కెనడా తమలో విలీనం కావాలని ఇప్పటికే పలుమార్లు ట్రంప్ బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే.

# రెండో పెళ్లితో కోట్లు కొట్టేసి రివర్సులో వార్నింగులు ఇస్తున్న కిలేడీ



**గచ్చిబౌలి :**గతంలో అమాయక ఆడోళ్లను మాటలతో మాయ చేసే మగాళ్లు బోలెడంత మంది ఉండేవారు. మారిన కాలంలో.. ఈ తరహా మోసాలు మాకూ పెద్ద విషయమేమీ కాదన్నట్లుగా మగాళ్లకు ధీటుగా కొందరు మహిళలు చేస్తున్నారు. ఈ మోసాల తీవ్రతకు మగాళ్లు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్న ఉదంతాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇప్పుడు చెప్పేది ఆ తరహా మోసమే. మాయ మాటలు చెప్పి రెండో పెళ్లి చేసుకోవటమే కాదు.. భర్త నుంచి కోట్లాది రూపాయిలు కొట్టేసి.. ఉల్టా తనను వేధింపులకు గురి చేస్తూ.. బెదిరింపులకు పాల్పడుతున్న కిలేడీ దెబ్బకు సదరు రెండో భర్త హడలిపోతున్నాడు. తనకు న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించిన వైనం ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అసలేం జరిగిందంటే.. టోలిచౌకికి చెందిన 38 ఏళ్ల వ్యాపారవేత్త (సయ్యద్ హుస్సేన్)కు 31 ఏళ్ల జమీలా రవికుమార్ అనే మహిళతో 2021 నవంబరులో పరిచయమైంది. తాను గచ్చిబౌలిలోని నానక్ రాం గూడలోని హైహెూం విహంగలో ఉంటున్నట్లుగా చెప్పింది. తనకు విదేశాల్లో వ్యాపారాలు ఉన్నట్లుగా చెప్పి.. తన తల్లి ఫిలింనగర్ లో ఉంటుందని చెబుతూ ఆమెను పరిచయం చేసింది. వారిద్దరు తమకు వ్యాపారాలు ఉన్నాయని.. తన బాయ్ ఫ్రెండ్ రేధా ముస్సా ఇస్మాయిల్ అహ్మద్ తో విభేదాలు వచ్చినట్లుగా పేర్కొన్నారు.కొన్ని రోజుల తర్వాత సయ్యద్ హుస్సేన్ తో వ్యాపారం చేయాలనుకుంటున్నట్లుగా చెప్పి తనకు సినీ ప్రముఖులు.. సెలబ్రిటీలతో పరిచయాలు ఉన్నట్లుగా పేర్కొంది. తనను పెళ్లి చేసుకోవాలని కోరగా.. అతను నో చెప్పాడు. అయితే.. తప్పుడు ధ్రువపత్రాల్ని క్రియేట్ చేసి అతన్ని వివాహమాడింది. కొద్దికాలం తర్వాత తల్లీకూతుళ్లు సయ్యద్ ను ఇబ్బంది పెట్టటం మొదలుపెట్టారు. అతని వ్యాపార వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటంతో పాటు దాదాపు రూ.కోటి వరకు ఖర్చు చేశారు.అతని ఐఫోన్ నుంచి తెలీకుండా రూ.80 లక్షల మొత్తాన్ని తమ ఖాతాలోకి జమ చేసుకున్నారు. దీంతో వీరి మీద అనుమానం వచ్చిన హుస్సేన్ వీరి గురించి ఆరా తీశాడు. జమీలాకు ఇమ్రాన్ అనే వ్యక్తితో పెళ్లైందని.. వారికి పిల్లలు ఉన్నట్లుగా గుర్తించాడు. ఇదిలా ఉండగా వివిధ సందర్భాల్లో రూ.4 కోట్ల వరకు ఖర్చు చేసింది. వీటిని భరించలేని సయ్యద్ ఆమెను నిలదీయగా.. తాము ఉంటున్న ఇంటికి హుస్సేన్ ను రానివ్వకుండా అడ్డుకుంది.దీంతో తనకు న్యాయం చేయాలని బాధితుడు తొలుత ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాడు. అక్కడ ఎలాంటి ఫలితం లేకపోవటంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. అయినా తన కంప్లైంట్ ముందుకు వెళ్లకపోవటంతో చివరకు కోర్టును ఆశ్రయించాడు. తన దగ్గర కొట్టేసిన నగదుతో వారు విదేశాలకు వెళ్లిపోయే వీలుందని.. వారి పాస్ పోర్టులు.. వీసాలు నిలిపివేసి.. తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో తల్లీకూతుళ్ల మీద కేసు నమోదైంది. ఈ మొత్తం వ్యవహారంలో మోసం చేశారని చెబుతున్న తల్లీకూతుళ్ల వెర్షన్ బయటకు రావాల్సి ఉంది.

# డాక్టర్ల పని ఖతమే వచ్చేశాయి రోబో డాక్టర్స్



**అమెరికా :** ప్రపంచం శరవేగంగా మారుతోంది. టెక్నాలజీ అభివృద్ధి దాదాపు ప్రతి రంగాన్ని సమూలంగా ప్రభావితం చేస్తోంది. ఇదివరకే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ వల్ల వేలాది ఉద్యోగాలు కనుమరుగు కావడం మనం చూశాం. ఇప్పుడు ఈ ప్రభావం ఎంటర్టైన్మెంట్ రంగానికి కూడా విస్తరిస్తోంది. చిన్న వీడియోలు, వర్చువల్ యాక్టర్స్, వివిధ ఏఐ టూల్స్ వాడకం వల్ల సాంప్రదాయ సృజనాత్మక వృత్తులు తగ్గుముఖం పడుతున్నాయి.ఇప్పుడు అదే సాంకేతిక ప్రభంజనం వైద్య రంగంపై పడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎలాన్ మస్క్ వంటి అగ్రశ్రేణి టెక్ నాయకులు రాబోయే ఐదేళ్లలోనే రోబోలు మానవ సర్జన్ల కంటే మెరుగైన, అత్యంత ఖచ్చితమైన నైపుణ్యం చూపుతాయని వ్యాఖ్యానించడం ఈ మార్పు వేగాన్ని, అనివార్యతను సూచిస్తోంది. రోబోటిక్ సర్జరీలు, ఆటోమేటెడ్ డయాగ్నోస్టిక్ టూల్స్ వేగంగా అభివృద్ధి చెందుతూ, విస్తృతంగా అందుబాటులోకి వస్తున్నాయి.ఈ నేపథ్యంలో, భవిష్యత్ తరం వైద్యులు కేవలం వైద్య పరిజ్ఞానంతో సరిపెట్టుకుంటే సరిపోదు. వారు సాంకేతిక పరిజ్ఞానం, రోబోటిక్స్ అవగాహన, డేటా అనలిటిక్స్ వంటి ప్రత్యేక నైపుణ్యాలతో తమను తాము సన్నద్ధం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.ఒక కోణంలో చూస్తే, ఇది ఆరోగ్య రంగ అభివృద్ధికి అత్యంత ప్రయోజనకరంగా ఉంటుంది. టెక్నాలజీ సాయంతో ఎక్కువ మంది రోగులకు వేగంగా, అత్యంత కచ్చితమైన రోగ నిర్ధారణ మరియు చికిత్స అందించడం సాధ్యమవుతుంది. ఇది ఆరోగ్య సంరక్షణ లభ్యతను, నాణ్యతను పెంచుతుంది.కానీ మరోవైపు, సాంప్రదాయ పద్ధతుల్లో వైద్య విద్యను పూర్తి చేసుకున్న వారు లేదా చిన్న, మధ్య తరహా హాస్పిటల్స్ నడుపుతున్న వైద్యులు ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోటీని తట్టుకోవడం కష్టమవుతుందనే ఆందోళన కూడా బలంగా వ్యక్తమవుతోంది.పరిస్థితిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగాలంటే, వైద్య వృత్తిదారులు తమ వృత్తి నైపుణ్యాలను కేవలం వైద్య శాస్త్రానికే పరిమితం చేయకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నా జీ, ఆటోమేషన్, డేటా సైన్స్ వంటి అనుబంధ రంగాలలో కూడా జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచుకోవాలి. ప్రపంచం కొత్త దిశగా పయనిస్తున్నప్పుడు, మానవతా విలువలను మరవకుండా, టెక్నాలజీని శత్రువుగా కాకుండా మిత్రుడిగా మార్చుకుంటూ, సమతుల్యతతో కూడిన అభివృద్ధిని సాధించడమే ప్రగతికి సరైన మార్గం అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వైద్య రంగంలో ఈ మార్పు అనివార్యం, దానికి సిద్ధంగా ఉండటమే భవిష్యత్ వైద్యుల ముందున్న ప్రధాన సవాల్.

# పాక్ చర్యలకు మద్దతుపై చైనా కీలక వ్యాఖ్యలు



**చైనా:**పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ కు చైనా మద్దతు పలికిన సంగతి తెలిసిందే! ఈ సమయంలో తాజాగా ఈ విషయంపై చైనా మరోసారి స్పష్టం చేసింది. ఇందులో భాగంగా... తన సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడుకునేందుకు పాకిస్థాన్ తీసుకునే అన్ని చర్యలకు తాము మద్దతిస్తామని తెలిపింది.

అవును... భారత్ పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలను చల్లార్చడానికి అవసరమైన అన్ని చర్యలను తాము స్వాగతిస్తామని చైనా పెర్కొంది. ఈ సందర్భంగా స్పందించిన చైనా విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ మీడియాతో మాట్లాడుతూ... పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై దర్యాప్తును కోరుకుంటున్నామని తెలిపింది.ఇదే సమయంలో... భారత్ పాక్ రెండు దేశాలకు పొరుగువారిగా సంయమనం పాటిస్తామని చైనా ఆశిస్తున్నట్లు గువో జియాకున్ తెలిపినట్లు రాయిటర్స్ నివేదించింది! ఇదే సమయంలో.. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఆదివారం పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తో ఫోన్ లో మాట్లాడినట్లు కథనాలొచ్చిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా స్పందించిన వాంగ్... అన్ని కాలాలకు అనుగుణంగా ఉండే వ్యూహాత్మక సహకార భాగస్వామిగా చైనా.. పాకిస్థాన్ చట్టబద్ధమైన భద్రతా సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుంటుందని.. దాని సార్వభౌమత్వాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడుకోవడంలో పాకిస్థాన్ కు మద్దతు ఇస్తుందని వాంగ్ చెప్పారు!కాగా... పహల్గాంలో జరిగిన హింస తర్వాత భారత్ - పాకిస్థాన్ సంబంధాలు బాగా క్షీణించిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ లో శిక్షణ పొందిన ఇద్దరు కాశ్మీరీ కార్యకర్తలు ఈ దాడి వెనుక ఉన్నారని చెప్పిన భారత్... 1960 సింధూ జల ఒప్పందాన్ని నిలిపివేయడం, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును మూసివేసిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా... జమ్ముకశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాకు చెందిన ఆదిల్ థోకర్ లేదా ఆధిల్ గురీ అనే స్థానిక ఉగ్రవాది.. ఏప్రిల్ 22న జరిగిన దాడిని ప్లాన్ చేయడంలోనూ, అమలుచేయడంలోనూ పాకిస్థాన్ ఉగ్రవాదులకు సహకరించడంలో కీలక భూమిక పోషించాడని భారత్ భావిస్తోంది. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన సంగతి తెలిసిందే.

# కెనడాలో భారతీయ విద్యార్థిని అనుమానాస్పద మృతి



**కెనడా:**కెనడాలో మరో భారత విద్యార్థిని మరణం కలకలం సృష్టించింది. ఒట్టావా ప్రావిన్స్ లో అదృశ్యమైన వంశికా సైనీ మృతదేహం లభ్యమైనట్లు కెనడాలోని భారత హైకమిషన్ వెల్లడించింది. ఇదే సమయంలో... ప్రస్తుతానికి ఆమె మరణానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు, త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

అవును... హర్యానాలోని 12వ తరగతి పూర్తి చేసిన వంశిక.. ఆ తర్వాత కెనడా వెళ్లింది. అనంతరం అక్కడ రెండేళ్ల హెల్త్ డిప్లొమా కోర్సు చేసింది. కాగా.. ఏప్రిల్ 18న ఫైనల్ పరీక్షలు పూర్తవ్వడంతో ఒట్టావాలోని ఒక కాల్ సెంటర్ పార్ట్ టైం లో చేరింది. ఏప్రిల్ 22న ఉద్యోగం కోసం బయలుదేరిన ఆమె, తిరిగి ఇంటికి వెళ్లలేదని తెలుస్తోందిస్థానిక మీడియా నివేదికల ప్రకారం ఆమె మృతదేహం బీచ్ లో కనిపించిందని తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన భారత రాయబార కార్యాలయం 'ఎక్స్' లో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో భాగంగా... ఒట్టావాలో భారతదేశానికి చెందిన వంశిక సైనీ అనే విద్యార్థిని మరణించినట్లు తెలియగానే తాము చాలా బాధపడ్డామని తెలిపింది.ఈ సందర్భంగా స్పందించిన వంశిక సైనీ తండ్రి దేవిందర్ సైనీ.. తన కుమార్తె రోజూ తమతో మాట్లాడేదని.. కానీ, ఏప్రిల్ 22 తర్వాత ఫోన్ కూడా చేయలేదని రంధావా వెల్లడించారు. ఈ క్రమంలో ఏప్రిల్ 25న ఆమె కనిపించడం లేదని తనకు తెలిసిందని వివరించారు. అనంతరం.. ఆమె మృతదేహం బీచ్ లో కనిపించినట్లు పోలీసులు చెప్పారని వెల్లడించారు.

వంశిక సైనీ తండ్రి దేవిందర్ సైనీ చండీగఢ్ లోని దేరా బస్సీలో నివాసముంటున్నారు. ఈయన స్థానిక ఆమ్ ఆద్మీ పార్టీ నేత. ఇదే సమయంలో.. ఆ పార్టీ ఎమ్మెల్యే కుల్జిత్ సింగ్ రంధావాకు సన్నిహితుడు.కాగా... కెనడాలోని భారతీయులపై ఇటీవల కాలంలో దాడులు పెరిగిపోతోన్న సంగతి తెలిసిందే. ఒంటారియో హామిల్టన్ లోని మోహాక్ కాలేజీలో చదువుతున్న 21 ఏళ్ల హర్ సిమ్రత్ రాంధవా అనే విద్యార్థిని. ఇటీవల ఆమె బస్ స్టాప్ లో వేచి చూడగా.. ఆమెపై కారు నుంచి కాల్పులు జరగడంతో ఆమె మరణించింది. .

# సికింద్రాబాద్ నుంచి అంబేద్కర్ యాత్రా స్పెషల్



**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యాత్ర విత్ పంచ జ్యోతిర్లింగ పుణ్యక్షేత్ర దర్శనం పేరిట ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. మహారాష్ట్రలో వెలిసిన ప్రఖ్యాత జ్యోతిర్లింగాలను ఈ ప్యాకేజీలో చేర్చింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/ తొమ్మిది పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. జులై 5వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్‌కు కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముదే?డ్, నాందెడ్, పూర్ణ స్టేషన్లలల్లో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జన్మించిన మహవ్, దీక్షను స్వీకరించిన నాగ్‌పూర్‌ను ఈ ప్యాకేజీ ద్వారా సందర్శించవచ్చు. నాగ్‌పూర్- ఉజ్జయిని- మహవ్- నాసిక్, పుణే- ఔరంగాబాద్.. ఈ ప్యాకేజీలో ఉన్నాయి.నాగ్‌పూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించిన దీక్షా భూమి, అక్కడి శ్రీ స్వామినారాయణ్ మందిర్‌లను ఈ ప్యాకేజీ ద్వారా సందర్శించవచ్చు. ఉజ్జయిని- మహాకాళేశ్వరుడు, ఓంకారేశ్వరుడి జ్యోతిర్లింగాలు, మహవ్‌లో అంబేద్కర్ జన్మించిన ప్రదేశాన్ని దర్శించుకోవచ్చు. నాసిక్‌లో త్రయంబకేశ్వరుడి ఆలయం, పుణేలో భీమశంకర్, ఔరంగాబాద్‌లో ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగ క్షేత్రాల దర్శనం ఇందులో ఉంది.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,700 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,700 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీ (3ఏసీ)లో పెద్దలకు 22,900, పిల్లలకు 21,700 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీ (2ఏసీ)లో పెద్దలకు 29,900, పిల్లలకు 28,400 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

# భారత్ భయంతో షాబాజ్ ప్రభుత్వం కీలక ఆదేశాలు



**జమ్మూ కాశ్మీర్ :**జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ దాడి తర్వాత భయంతో వణికిపోని పాక్ నేత, ఆ దేశంలోని ప్రాంతం దాదాపు లేకపోవచ్చు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకు ంటామని భారత్ ప్రతిజ్ఞ చేసింది. దీంతో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి భారత్ పాకిస్తాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలించింది.దీంతో పాటు పాకిస్తానీయులను దేశం నుంచి బహిష్కరించడం, శత్రు దేశానికి చెందిన యూట్యూబ్ ఛానెళ్లను బ్యాన్ చేయడం వంటి అనేక ఇతర చర్యలతో కూడా భారత్ పాక్ ను చావుదెబ్బకొట్టింది. ఎక్స్‌ప్రెస్ న్యూస్ నివేదిక ప్రకారం.. పాకిస్తాన్ నేషనల్ సైబర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ దక్షిణ, మధ్య ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలను గుర్తు చేస్తూ ప్రభుత్వం, కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని సైబర్ దాడుల ముప్పు పెరుగుతోందని హెచ్చరి ంచింది.భారత్ ఈసారి తమను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని పాకిస్తాన్ భయపడుతోంది. అన్ని వైపుల నుంచి భారత్ తమపై దాడి చేస్తుందనే భయం కూడా వారిని వెంటాడుతోంది. సోమవారం ప్రభుత్వం ఒక సలహా నోటీసు జారీ చేసింది. హ్యాకర్లు పాకిస్తాన్‌పై సైబర్ దాడులు ప్రారంభించడానికి ప్రస్తుత ప్రాంతీయ అస్థిరత్వాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉందంటూ హెచ్చరించింది.ఈ రంగాలకు భయం!సైబర్ దాడులు రక్షణ, ఆర్థిక, మీడియా వంటి రంగాలను లక్ష్యంగా చేసుకోవచ్చని ఏజెన్సీ తెలిపింది. భద్రతా వ్యవస్థలను ఛేదించడానికి హ్యాకర్లు స్పియర్ ఫిషింగ్, మాల్వేర్, డీప్‌ఫేక్ వ్యూహాలను ఉపయోగించవచ్చని సలహాలో పేర్కొంది. "హ్యాకర్లు రహస్య సమాచారాన్ని దొంగిలించడానికి, సంస్థల ప్రైవసీను ఉల్లంఘించడానికి ప్రయత్నిం చవచ్చు" అని కూడా హెచ్చరించింది. తమ సైబర్ భద్రతా రక్షణను బలోపేతం చేయాలని, రాబోయే ముప్పుల పట్ల అప్రమత్తంగా సంస్థలను కోరారు.

# భారత్ తో జాగ్రత్త తమ్ముడికి కీలక సూచన చేసిన నవాజ్



**న్యూఢిల్లీ :**అనుభవానికి మించిన జ్ఞానం ఇంకేమీ ఉండదంటారు. ఇప్పుడు అలాంటి అనుభవాన్ని తన తమ్ముడికి వివరించే ప్రయత్నం చేస్తున్నారు పాకిస్థాన్ మాజీ ప్రధాన మంతి నవాజ్ షరీఫ్. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతల్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి పాక్ ప్రధాని కం తన తమ్ముడు షెహబాజ్ కు కీలక సూచనలు చేస్తున్నారు తాజాగా తన సోదరుడ్ని కలిసి నవాజ్ ఆయనతో భారత్ తో వ్యవహరించాల్సిన తీరు గురించి చర్చించినట్లుగా చెబుతున్నారు.రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు సమిసిపోవాలంటే దౌత్య మార్గం ద్వారానే పరిష్కరించుకోవాలని చెప్పినట్లుగా తెలుస్తోంది. పహల్గాం దాడి అనంతరం భారత్ తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని నవాజ్ షరీఫ్ కు వివరిస్తూ.. భారత్ వల్లే ఉద్రిక్తతలు పెరిగినట్లుగా చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో స్పందించిన నవాజ్ షరీఫ్.. భారత్ తోదూకుడుగా వ్యవహరించొద్దని.. శాంతి పునరుద్ధరణ కోసం అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాల్ని వినియోగించుకోవాలని చెప్పినట్లుగా అక్కడి మీడియా చెబుతోంది.నవాజ్ షరీఫ్ వైఖరికి తగ్గట్లే.. ఆయన కుమార్తె పంజాబ్ ప్రావిన్స్ ముఖ్య మంత్రిగా వ్యవహరిస్తున్న మర్యమ్ సైతం తాజా పరిణామాలపై ఇప్పటివరకు స్పందించని అం శాల్ని ప్రస్తావిస్తున్నారు. పాక్ ప్రధానిగా వ్యవహరించిన నవాజ్.. తన పాలన సమయంలో ఆ యన వేసిన ఎత్తులు.. భారత్ నుంచి ఎదురైె తిప్పల మీద అనుభవం చాలానే ఉంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రధానికి తన అనుభంతో కూడిన సూచనలు చేసినట్లుగా చెబుతున్నారు. మరి.. పాక్ ప్రధానిపై తన అన్న నవాజ్ చెప్పిన మాటలు ఏ మేరకు ప్రభావితండిసైడ్ చేయాలి.

# ఐక్యరాజ్యసమితిలో దాయాదిని ఉతికేసిన భారత్




**న్యూఢిల్లీ :** చేయాల్సిన దుర్మార్గాల్ని చేసుకుంటూ పోవటం.. ఏమీ తెలియని నంగనాచి మాదిరి అంతర్జాతీయ వేదికల మీద మాట్లాడే తీరు దాయాది దేశానికి ఎక్కువే. నిత్యం విద్వేషాన్ని కక్కుతూ.. భారతదేశాన్ని ఏదో ఒక కష్టాన్ని తెచ్చి పెట్టటమే ఎజెండాగా కుట్ర పన్నే పాకిస్థాన్ కు సరైన రీతిలో షాకిచ్చింది భారత్. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ తమ దేశంలో హింసకు పాల్పడుతున్న పాక్ తీరును మరోసారి అంతర్జాతీయ వేదిక మీద భారత్ ఎండగట్టింది. పహల్గాం ఉగ్రదాడి అంశాన్ని ఐక్యరాజ్యసమితిలో లేవనెత్తిన భారత ప్రతినిధి.. ఈ సందర్భంగా పాక్ మంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యను ఉటంకించారు.ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నామని పాక్ మంత్రే స్వయంగా వెల్లడించిన వైనాన్ని ప్రస్తావిస్తూ పాక్ మీద మండిపడిన భారత ప్రతినిధి.. ఇకపై ప్రపంచం కళ్లు మూసుకొని ఉండిపోదని హెచ్చరించింది. న్యూయార్క్ లో జరిగిన ఉగ్రవాద అనుబంధ నెట్ వర్కు బాధితుల ప్రోగ్రాంలో ఐక్యరాజ్యసమితిలో భారత డిప్యూటీ శాశ్వత ప్రతినిధిగా వ్యవహరిస్తున్న యోజన పటేల్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పాక్ తీరును తీవ్రంగా తప్పు పట్టారు.సీమాంతర ఉగ్రవాదానికి తాము బాధితులమని.. ఉగ్ర చర్యలతో బాధితులమని పేర్కొన్న ఆమె.. 'ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నామని.. ఉగ్ర సంస్థలకు నిధులు సమీకరిస్తున్నట్లు ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ చెప్పిన మాటల్ని యావత్ ప్రపంచం వింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నామని వారు బహిరంగంగా అంగీకరించినా ఎవరూ ఆశ్చర్యపోలేదు. పాక్ ఎలాంటి మోసపూరిత దేశమో దీన్ని బట్టి మరోసారి స్పష్టమైంది. ఆ దేశం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రపంచం ఇకపై కళ్లు మూసుకొని కూర్చోదు' అంటూ హెచ్చరించారు. భారత్ పై నిరాధార ఆరోపణలు చేయటానికి ఈ అంతర్జాతీయ వేదికను పాకిస్థాన్ దుర్వినియోగం చేస్తుందని ఆమె నిప్పులు చెరిగారు.

# ఎండల దెబ్బకు బీర్లకు డిమాండ్..

**హైదరాబాద్:**రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఈ సంవత్సరం ఎండలు బాగా ఉంటాయని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇక ఈ వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి చాలామంది చల్ల చల్లని బీర్ లను ఆశ్రయిస్తున్నారు. ఎండల దెబ్బను తట్టుకోవాలంటే బీర్ తాగాల్సిందే అని భావిస్తున్న మద్యం ప్రియులు కేసులకు కేసులు బీర్లు ఖాళీ చేస్తున్నారు.తెలంగాణలో డిమాండ్ కు తగ్గట్టు బీర్ల ఉత్పత్తిరాష్ట్రంలో సమ్మర్ సీజన్లో బీర్ లకు షార్టేజ్ లేకుండా డిమాండ్ కు తగ్గట్టుగా ప్రొడక్షన్ చేయాలని ప్రభుత్వం బేవరేజెస్ కంపెనీస్ కి ఇంతకుముందే అనుమతులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఒకపక్క ప్రజల డిమాండ్ కు తగ్గట్టు బీర్ల ఉత్పత్తి సంస్థలు సప్లై చేసేందుకు బీర్ల ఉత్పత్తిని పెంచినప్పటికీ రాష్ట్రంలో మాత్రం వైన్స్ లో, బార్ షాపులలో బీర్లు క్షణాలలో విక్రయం అవుతున్నాయి.ప్రస్తుతం రాష్ట్రంలో పెళ్లిళ్ల సీజన్ కూడా జోరుగా సాగుతున్న క్రమంలో వివాహ వేడుకలకు సంబంది ంచిన పార్టీలకు కూడా బీర్ల వినియోగం పెరిగింది. రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు భారీగా పెరగడంతో ప్రభ ుత్వానికి భారీ ఆదాయం సమకూరుతుంది.



ఈ సీజన్లో ఎక్సైజ్ శాఖ అంచనాలకు తగ్గట్టు భారీ ఆదాయం వచ్చే అవకాశం ఉంది. గతేడాది కంటే కోటిన్నర కేసుల బీర్లు ఎక్కువగా అమ్మాలని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది.ప్రతీరోజూ ఎంత తాగుతున్నారంటేప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు దాదాపు మూడు లక్షల బీర్ కేసులు అవుతున్నాయని సమాచారం. ఈ సీజన్ తప్ప మిగతా సాధారణ రోజులతో పోలిస్తే ఇది రెట్టింపు స్థాయిలో ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖ దాదాపు 5.48 కోట్ల కేసుల బీర్లు అమ్మితే, ఈ సంవత్సరం ఇది మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ ప్రతిరోజు 3లక్షల బీర్ కేసులు అమ్ముడవుతున్నాయి అంటే మన వాళ్ళు ఏ రేంజ్ లో బీర్ లను ఖాళీ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. పోటీ పడి మరీ బీర్లు తాగేస్తున్న మందు బాబులు ఈ సీజన్ లో గతేడాది కంటే ఎక్కువ ఆదాయాన్నే ప్రభుత్వానికి అందించేలా ఉన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com news9.india News9India_ news9telugudaily

## లండన్‌లో తెలంగాణ విద్యార్థి మిస్సింగ్ కాపాడాలంటూ సీఎంకు రిక్వెస్ట్



**లండన్** :లండన్‌లో తెలంగాణకు చెందిన విద్యార్థి మిస్సింగ్ వ్యవహారం సర్వత్రా కలకలంగా మారింది. దీంతో తన కుమారుడిని వెతికించి, స్వదేశానికి రప్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్లకు చెందిన నల్ల అనురాగ్ రెడ్డి స్టూడెంట్ వీసాతో జనవరిలో లండన్‌కు వెళ్లారు. ఈ నెల 25వ తేదీన కార్డీప్ ప్రాంతానికి స్నేహితులతో కలిసి వెళ్లి అదృశ్యమైనట్టు అతని స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుమారుడు అదృశ్యం కావడంతో తల్లి హరిత, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలోనే తమ బిడ్డను వెతికి ఇండియాకు తీసుకురావాలని కోరుతూ అనురాగ్ రెడ్డి కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ తో లేఖ రాశారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కు ఆ వినతి పత్రాన్ని అందించారు. దీనిపై ప్రభుత్వం తరపున వెంటనే స్పందించిన ఆయన సీఎంఓ, జీఏడీ, ఎన్ఆర్ఐ అధికారులతో మాట్లాడారు. అంతే కాకుండా ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, లండన్ లోని ఇండియన్ హై కమీషన్ కు సంబంధిత ఘటనపై సమాచారం ఇచ్చారు. విద్యార్థి ఆచూకీ తెలుసుకొని ఇండియాకు రప్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఈసారి బాబునూ నమ్మని రైతులు మోడీకి కీలక డిమాండ్



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం ఓవైపు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోడీని సైతం అమరావతి పనుల పునఃప్రారంభానికి ఆహ్వానించింది. వచ్చే నెల 2న ప్రధాని మోడీ అమరావతి రానున్నారు. అయితే అమరావతి పనులు పునఃప్రారంభం అవుతుండటంపై సంతోషంగా ఉన్న స్థానిక రైతులు.. మరో విషయంలో మాత్రం లోలోపల అసంతృప్తిగా ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం గతంలో ఎదురైన చేదు అనుభవాలే.అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసిన గత టీడీపీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ మాత్రం ఇవ్వలేదు. దీంతో ఆ తర్వాత టీడీపీ స్థానంలో వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి స్థానంలో మూడు రాజధానుల ఏర్పాటుకు సిద్ధమైంది. ఇందుకోసం రెండు చట్టాలు కూడా చేసి ఆ తర్వాత వాటిని వెనక్కి తీసుకుంది. టీడీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిపై గెజిట్ ఇవ్వలేదన్న విషయాన్ని అప్పటి వైసీపీ మంత్రులు, నేతలు పదే పదే ప్రస్తావించేవారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతి పనులు తిరిగి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఈ అంశమే వారిని కలవరపెడుతోంది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతి పనులు ప్రారంభించినా భవిష్యత్తులో మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే తిరిగి తమకు గత ప్రభుత్వ పరిస్థితులు పునరావృతం అవుతాయన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. అలా కాకుండా ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం అడ్డుకోలేదన్న భావన వారిలో నెలకొంది. దీంతో అమరావతి పనుల పునఃప్రారంభం కోసం వస్తున్న ప్రధాని మోడీ.. రాజధానిపై గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అలా అయితేనే భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా తమకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవని వారు చెప్తున్నారు. దీంతో సీఎం చంద్రబాబు ప్రధాని మోడీని పట్టుబట్టి అమరావతి రాజధానిపై గెజిట్ నోటిఫికేషన్ ఇప్పిస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

## భగవద్గీత శ్లోకంతో స్మితా సబర్వాల్ సంచలన ట్వీట్



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న స్మిత సబర్వాల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసిన విషయం తెలిసిందే. స్మిత సబర్వాల్ ను రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది . ఇక స్మిత సబర్వాల్ స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ కు పర్యాటక శాఖ బాధ్యతలను అప్పగించింది.భగవద్గీత శ్లోకంతో స్మితా సబర్వాల్ పోస్ట్తాజాగా స్మిత సబర్వాల్ తన బదిలీ నేపథ్యంలో ఎక్స్ వేదికగా స్పందించారు. పర్యాటక శాఖలో తన పని చేసిన విధానాన్ని, నాలుగు నెలల కాలంలో తాను చేసిన కృషిని వెల్లడించారు. అయితే ఈ సందర్భంగా ఆమె భగవద్గీతలోని ఒక శ్లోకాన్ని ఉటంకిస్తూ తన పోస్టును ప్రారంభించారు.కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన అంటూ తన పోస్టును ప్రారంభించిన స్మిత సబర్వాల్ పర్యాటక శాఖలో నాలుగు నెలల కాలం పని చేసి, తన వంతుగా అత్యుత్తమ సేవలు అందించడానికి కృషి చేశానన్నారు. రాష్ట్రానికి మొట్టమొదటిసారిగా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 2025- 30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చామని, ఈ విధానం వల్ల రాష్ట్రంలో నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు.మిస్ వరల్డ్ పోటీల గురించి స్మితా సబర్వాల్పెట్టుబడులను ఆకర్షించడానికి బలమైన పునాదిగా ఈ పర్యాటక విధానం నిలుస్తుందని స్మిత సబర్వాల్ వెల్లడించారు.

## తెలంగాణాలో విచిత్ర వాతావరణం ఆ జిల్లాల్లో వానలు



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఎండాకాలం ఎండలు మండిపోతాయి అని వాతావరణ శాఖ అధికారులు చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ సంవత్సరం ఎండాకా లంలో ప్రస్తుతం విచిత్ర వాతావరణ నెలకొంది. ఒకపక్క తీవ్రమైన ఎండలు మరొక పక్క అకాల వర్షాలతో తెలంగాణ ప్రజానీకం ఉక్కిరి బిక్కిరి అవుతుంది. చాలా జిల్లాలలో భానుడి ఉగ్రరూపం కనిపిస్తుంది.ఒకపక్క ఎండలు, మరోపక్క వానలుభరించలేని ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. వడగాలుల దెబ్బకు ప్రజలు అల్లాడుతున్నారు. పలువురు వృద్ధులు వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో అకస్మాత్తుగా కురుస్తున్న అకాలవర్షాలు కూడా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. మామిడి తోటలు కాపుకు వచ్చి పంట చేతికి వచ్చే సమయంలో వడగండ్ల వానలు కురుస్తూ ఉద్యాన పంటల సాగు చేస్తున్న రైతన్నలకు తీవ్ర దుఃఖాన్ని మిగులుస్తున్నాయి.ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో ఈరోజు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొన్నారు.ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, సిద్దిపేట, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్ ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ఆ పాకిస్తానీయుల్ని వెనక్కి పంపద్దు కేంద్రానికి మొహబాబా కీలక వినతి



**న్యూఢిల్లీ :** కశ్మీర్లో పహల్గాం దాడి ఘటన తర్వాత భారత్-పాక్ మధ్య మాటల యుద్ధం పెరుగుతోంది. అలాగే పరస్పరం ప్రత్యర్థులపై కఠిన నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో భారత ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు చర్చ నీయాంశమవుతోంది. పాకిస్తాన్ మద్దతుతో ఉగ్రదాడికి పాల్పడ్డ వారి విషయంలో తీసుకునే చర్యల విషయంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేకున్నా కేంద్రం తాజాగా తీసుకున్న ఓ నిర్ణయం విషయంలో మాత్రం పునరాలోచించాలన్న వినతులు వస్తున్నాయి.పహల్గాం దాడి తర్వాత కేంద్రం భారత్ లో నివసిస్తున్నపాకిస్తాన్ పౌరులందరినీ స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అలాగే వారి వీసాల్ని రద్దు చేసింది. ఇంకా వివిధ రాష్ట్రాల్లో ఉన్న వారిని వెరివేసి వెంటనే పాకిస్తాన్ కు పంపేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలు ఇచ్చారు. అయితే వీరిలో కొందరు భారతీయుల్ని పెళ్లి చేసుకున్న పాకిస్తానీలు ఉన్నారు. వీరి విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని డిమాండ్లు పెరుగుతున్నాయి.

# నిజాయితీ నిరూపించుకున్న ఆర్టీసీ కండక్టర్

**అచ్చంపేట:**టీజీఎస్ ఆర్టీసీ అచ్చంపేట డిపోనకు కండక్టర్ వెంకటేశ్వర్లు నిజాయితీ నిరూపించుకున్నారు. బస్సులో మర్చిపోయిన రూ.13 లక్షల విలువగల బంగారం, వెండి ఆభరణాలు, నగదుతో ఉన్న బ్యాగును ప్రయాణికుడికి అందజేసి తన మానవత్వం చాటుకున్నారు.అచ్చంపేట-హైదరాబాద్ రూట్ టీజీఎస్ఆర్టీసీ బస్సులో ఈ నెల 26న కండక్టర్ వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఎంజీబీఎస్ కు చేరుకోగానే బస్సులో ఒక బ్యాగ్ ను ప్రయాణికుడు మరచిపోయినట్లు కండక్టర్ గుర్తించారు. బ్యాగును తెరిచి చూడగా అందులో బంగారం, వెండి ఆభరణాలు.. నగదు సహా పలు సర్టిఫికెట్లు ఉన్నాయి. వెంటనే ఈ విషయాన్ని అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్ కు ఫోన్ లో సమాచారం అందించారు. దీంతో బ్యాగును ఎంజీబీఎస్ లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో అప్పగించాలని డీఎం సూచించారు.అయితే ఆ సమయంలోనే అనిల్ కుమార్ అనే ప్రయాణికుడు డీఎంకి ఫోన్ చేసి బస్సులో బ్యాగును మరచిపోయినట్లు చెప్పారు. కందుకూర్ లో బస్సు ఎక్కి సీబీఎస్ లో దిగి కాచిగూడకు వెళ్లిపోయానని పేర్కొన్నారు. ఎంజీబీఎస్ లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లాలని డీఎం సూచించారు. టీజీఎస్ ఆర్టీసీ అధికారులు వివరాలను పరిశీలించి.. బ్యాగును ప్రయాణికుడు అనిల్ కుమార్ కు అందజేశారు. అందులో 14 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.14,800 నగదు, తన కుమారుడి బర్త్ సర్టిఫికెట్, తన విద్యార్హత ధ్రువపత్రాలు ఉన్నాయి.ఈ ఘటనలో వెంకటేశ్వర్లును టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ఆయనను సన్మానించి.. ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే ఆర్టీసీ సిబ్బంది ఈ రకంగా వ్యవహరించడాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముని శేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. మరోవైపు సామాన్య ప్రజలు సైతం సదరు కండక్టర్ ని అభినందిస్తున్నారు. దొరికితే దోచుకుందాం అనేలా మారిపోయిన ఈరోజుల్లో అంతా మొత్తం ఉన్న బ్యాగును కూడా తిరిగి ఇవ్వడం గొప్ప విషయం అంటూ మెచ్చుకుంటున్నారు.



# తిరుమల శ్రీవారి సీనియర్ సేవకులకు కొత్త డిజిగ్నేషన్



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు తోడు కావడం వల్ల శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. ఆదివారం నాడు 78,177 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 23,694 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.53 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. శ్రీవారి దర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో భక్తులు వేచివుండలేదు. క్యూ లైన్ ద్వారా నేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఆరు గంటల సమయం పట్టింది.కాగా- భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి టీటీడీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థ (పుట్టపర్తి), ఈశా ఫౌండేషన్ (కోయంబత్తూర్), ఆర్ట్ ఆఫ్ లివింగ్ (బెంగళూరు) వంటి ప్రఖ్యాత సంస్థలను సందర్శించి అధ్యయనం చేశారు.ఈ అధ్యయనం ఆధారంగా శ్రీవారి సేవలో కొన్ని ముఖ్యమైన మార్పులను టీటీడీ తీసుకొచ్చింది. ఈ మార్పులు ఈ నెల 30వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. మార్పులు చేర్పులు చేసిన అప్లికేషన్ ద్వారా శ్రీవారి సేవలో ఎంపిక చేయనున్నారు టీటీడీ అధికారులు. జూన్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవకుల కోటాను కొత్త అప్లికేషన్ ద్వారా విడుదల చేస్తారు.జనరల్ శ్రీవారి సేవ (తిరుమల, తిరుపతి) కోటా ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ బుకింగ్ ఓపెన్ అవుతుంది. నవనీత సేవ (మహిళలకు మాత్రమే)- మధ్యాహ్నం 12, పరకామణి సేవ (పురుషులకు మాత్రమే)- ఒంటిగంట, గ్రూప్ లీడర్ సేవ (కొత్తగా ప్రారంభం) 2 గంటలకు అందుబాటులోకి వస్తాయి.గత రెండు సంవత్సరాలుగా పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు శ్రీవారి సేవలో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు వీరిని గ్రూప్ లీడర్లుగా పిలుస్తారు. 15 రోజులు, ఒక నెల లేదా మూడు నెలల వ్యవధిలో సేవ చేయడానికి ఆన్‌లైన్‌లో ఎంపిక చేసుకోవచ్చు. ఈ గ్రూప్ లీడర్లు శ్రీవారి సేవకుల పనిని పర్యవేక్షించడం, సేవకు వారి హాజరు తీసుకోవడం, ప్రతి ఒక్క సేవకుడు/సేవకురాలి పనితీరుకు రేటింగ్ ఇవ్వడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారు.పరకామణి సేవలో జనరల్ పురుష సేవకులకు అవకాశం కల్పించారు టీటీడీ అధికారులు. కనీసం 10వ తరగతి విద్యార్హత కలిగిన పురుషులకు పరకామణి సేవలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

# నిందితుల వద్దకే న్యాయమూర్తి.. ప్రజల ప్రశంసల వెల్లువ

**నిజామాబాద్, ఏప్రిల్ 29:** న్యాయం కోసం బాధితులు కోర్టులను ఆశ్రయిస్తుంటారు. కోర్టుల్లో ఎలాగైనా న్యాయం జరుగుతుందని వారు భావిస్తుంటారు. తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు కోర్టు మెట్లు ఎక్కుతారు. బాధితులైనా, నిందితులైనా కోర్టుకు రావాల్సిందే. నేరం రుజువైతే శిక్ష పడటం ఖాయం. కానీ ఓ కేసులో నిందితులుగా ఉన్న వారి వద్దకు న్యాయమూర్తి నడిచి వచ్చే.. ఇది పెద్ద సంచలనమే అవుతుంది. ఇప్పుడు మనం చెప్పుకోబోయేది కూడా ఇలాంటి ఘటనే. నిజామాబాద్ జిల్లా భోధన్ కోర్టు (%డీఓప్తుల జబీఓ%) ప్రాంగణంలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. తమ కోసం స్వయంగా న్యాయమూర్తే రావడంతో ఆ నిందితులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏం జరిగింది. కోర్టులో తీర్పు చెప్పాల్సిన న్యాయమూర్తి... నిందితుల వద్దకు రావడానికి కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ మండలం రాయకుర్‌కు చెందిన సాయమ్మ, గంగారాం అనే దంపతులపై కోడలు వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి తరచూ ఆ దంపతులు కోర్టు హాజరవుతుండేవారు. అదే విధంగా రెండు రోజుల క్రితం కూడా ఆ వృద్ధ జంట కేసు నిమిత్తం భోధన్ కోర్టుకు వచ్చారు. అయితే వారు నడవలేని స్థితిలో ఆటోలో కోర్టు ప్రాంగణానికి వచ్చారు. ఇక్కడే అనూహ్య ఘటన చోటు చేసుకుంది.వృద్ధ దంపతులు నడవలేని స్థితిలో కోర్టుకు వచ్చిన విషయం జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి సాయి శివ దృష్టికి వచ్చింది. దీంతో వారి పరిస్థితిని చూసి చలించిపోయిన సదరు న్యాయమూర్తి బెంచ్ వదిలి స్వయంగా వారి వద్దకు నడుచుకుంటూ వచ్చారు. కోర్టులో ఉండాల్సిన న్యాయమూర్తి అలా తమ ముందుకు రావడంతో ఆ వృద్ధ దంపతులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. దంపతులు వద్దకు వచ్చిన జడ్జి.. కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతా విన్న న్యాయమూర్తి బాధితుల తప్పేమీ లేదని నిర్ధారించుకుని కేసును కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అయితే ఆ వృద్ధ జంట పట్ల న్యాయమూర్తి వ్యవహరించిన తీరు పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ఇలా ఉంటే తప్పకుండా న్యాయమే గెలుస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా తమ వద్దకు స్వయంగా న్యాయమూర్తి రావడంతో వృద్ధ దంపతులు ఆనందం అంతా ఇంతా కాదు. తమ బాధను గుర్తించి.. తమ తప్పేమీ లేదని కేసును కొట్టివేయడంపై కూడా వారు హర్షం వ్యక్తం చేశారు.



## చరిత్రలో అతి పెద్ద ఆపరేషన్1000 మంది మావోయిస్టుల కోసం 24 వేల మంది జవాన్స్



**న్యూఢిల్లీ :** మార్చి 31, 2026లోగా దేశంలో మావోయిజాన్ని లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా బలంగా అడుగులు ముందుకు సాగుతున్నాయి. మావోయిస్టుల పతనమే లక్ష్యంగా జవాన్లు అరణ్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. తెలంగాణ- ఛత్తీస్‌ఘర్ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్టలో మావోయిస్టుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దాదాపు 24 వేల మంది జవాన్లు కర్రెగుట్టను చుట్టుముట్టారు. 800 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతం మొత్తం జవాన్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. గుట్టలో తలదాచుకున్న 1000 మంది మావోయిస్టుల కోసం జవాన్లు వెతుకుతున్నారు. లొంగిపోవాలని.. లేకపోతే ముప్పు తప్పదని గుట్టలో దాక్కున్న మావోయిస్టులకు ఇప్పటికే హెచ్చరికలు జారీ అయ్యాయి. జవాన్లు కర్రెగుట్టలోని పలు మావోయిస్టుల స్థావరాలను కనిపెట్టారు. గత వారం రోజుల నుంచి మావోయిస్టులు, జవాన్ల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ కాల్పుల్లో ఏప్రిల్ 24వ తేదీన ముగ్గురు మహిళా మావోయిస్టులు చనిపోయారు. వారి బాడీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ముగ్గురి కంటే ఎక్కువ మంది మావోయిస్టులు చనిపోయి ఉంటారని తెలుస్తోంది. భద్రతా దళాలు అత్యాధునికమైన టెక్నాలజీని ఉపయోగించి ముందుకు సాగుతున్నారు. మావోయిస్టులు, నక్సల్స్ ఉన్నట్లు నుంచి సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ తెలంగాణ స్టేట్ కమిటీ ది పీపుల్స్ లిబరేషన్ గొరిల్లా ఆర్మీ బెటాలియన్ నెంబర్ వన్‌తో పాటు మిగిలిన మావోయిస్టుల గ్రూపుల్ని తుడుముట్టించడమే లక్ష్యంగా ఈ సెర్చ్ ఆపరేషన్ సాగుతోంది. 800 చదరపు కిలోమీటర్ల పరిధిలోని ఏరియా మొత్తం మావోయిస్టు ఫ్రీ జోన్ అయ్యే వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగనుంది. ఈ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా కమాండో బెటాలియన్ ఫర్ రెసల్యూట్ యాక్షన్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్‌కు చెందిన ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. ఐఈడీ పేలుళ్లు సంభవించడంతో వారికి గాయాలు అయ్యాయి. డీ హైడ్రేషన్ కారణంగా మరో ఆరుగురు జవాన్లు ఆస్పత్రి పాలయ్యారు. మావోయిస్టు కదలికలను గుర్తించేందుకు డ్రోన్లు సైతం రంగంలోకి దిగాయి.

# పెహల్గాం ఉగ్రదాడి ప్రత్యక్ష సాక్ష్యుల సంచలన విషయాలు

**జమ్మూకశ్మీర్:**జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన దాడి భారత్ లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తున్నాయి. ఈ సమయంలో ఇప్పటికే పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషీమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్టు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాకిస్తాన్ కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పనిచేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్ కు పంపినట్లు పేర్కొన్నాయి. ఈ సమయంలో... పలువురు ప్రత్యక్ష సాక్ష్యులు దర్యాప్తు సంస్థల వద్ద పలు కీలక విషయాలు వెల్లడించారు.అవును... పహల్గాంలోని బైసరన్ లోయలో సందర్శకులపై ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో ప్రత్యక్ష సాక్ష్యులు తమ వాంగ్మూలాలను దర్యాప్తు సంస్థలకు ఇచ్చారు. ఇందులో భాగంగా... పర్యాటకులు తప్పించుకొనే మార్గం లేకుండా చేసి ఉగ్రమూక దాడికి



పాల్పడిందని ప్రత్యక్ష సాక్ష్యులు, దర్యాప్తు సంస్థలకు చెబుతున్నారు.
ఇదే సమయంలో... ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో ఉగ్రవాదులు ఉన్నారని.. తప్పించుకోవడానికి వీల్లేకుండా చుట్టుముట్టారని తెలిపారు. ఈ విషయాన్ని దర్యాప్తు సంస్థ వద్ద వాంగ్మూలంగా బాధితులు తెలియజేశారు. ఈ సమయంలో ఇద్దరు ఉగ్రవాదులు ఎంట్రీ గేటు నుంచి లోపలికి వచ్చి.. ఎగ్జిట్ గేటు వద్ద మరొకడు కాపలా ఉన్నాడని అన్నారు.ఈ నేపథ్యంలో.. ఈ దాడిలో తొలిసారి కాల్పులు మొదలైంది ఎగ్జిట్ గేటు వద్దే అని.. దీంతో పర్యాటకులంతా ప్రాణభయంతో ఎంట్రీ గేటు వైపు పారిపోయారని.. ఈ నేపథ్యంలో అప్పటికే ఎంట్రీ గేటు వద్ద ఉన్న ఇద్దరు ఉగ్రవాదులు వారిపై దాడి చేశారని అన్నారు. వీరిలో ఇద్దరు సైనిక దుస్తుల ధరించగా.. ఒకడు సంప్రదాయ కాశ్మీరీ డ్రెస్ లో ఉన్నాడని తెలిపారు.మరోవైపు జమ్మూకశ్మీర్ లో నాలుగు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు ఏకకాలంలో జరుగుతున్నాయి. ఈ సమయంలో.. ఉగ్రవాదం అత్యధికంగా ఉండే దక్షిణ కాశ్మీర్ లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇక.. నేడు దక్షిణకశ్మీర్ లో ఒకటి, షోపియాన్ ప్రాంతంలోని పేర్కొన్నారు.

# ఉగ్రదాడిపై వాకర్స్ వార్...!

**- డిస్ట్రిక్ట్ 302 క్యాబినెట్ మీట్ లో మతోన్మాదం పై నిరసన**
**- అశ్రు నివాళి అర్పించిన వాకర్స్**
**- అసోసియేషన్ల బలోపేతానికి కృషి.....**

**తిరుపతి జిల్లా:**తిరుపతి,ఏప్రిల్ 29: మానవత్వం లేని పాక్ మతోన్మాద ఉగ్రవాదం పై డిస్ట్రిక్ట్ 302 వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ మీట్ లో వాకర్స్ సభ్యులు వార్ ప్రకటించారు. మంగళవారం తిరుపతి జిల్లా పుత్తూరు లోని వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వాకర్స్ గవర్నర్ ఆర్ మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు ఆధ్వర్యం లో క్యాబినెట్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా కాశ్మీర్ ఘటనకు అశ్రు నివాళి అర్పించి, పాక్ ఉగ్రవాద మతోన్మాదం పై నిరసన



వ్యక్తం చేశారు.కాశ్మీర్ ప్రహల్గాంలో పర్యాటకులను పాక్ ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. డిస్టిక్ 302 ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అన్ని వాకర్స్ అసోసియేషన్లో సకాలంలో ఎన్నికలు నిర్వహించి, ఇంటర్నేషనల్ వాకర్స్ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సకాలంలో సభ్యత్వాలు పూర్తిచేసి, వాకర్స్ క్లబ్ బైలాస్ ప్రకారం ప్రతి సభ్యుడు వ్యవహరించాలన్నారు. నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత వాకర్స్ గవర్నర్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకుల సమక్షంలో బాధ్యతలు తీసుకోవాలన్నారు. జూన్ నెల 29న జరగనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశాన్ని దిగ్విజయం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సుదీర్ఘ%శీ%గా చర్చించారు. తిరుపతిలో జరగనున్న వాకర్స్ మీట్లో అన్ని వాకర్స్ అసోసియేషన్లు, క్లబ్బులు భాగస్వామ్యమై ఐకమత్యంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ రావెళ్ల మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, వాకర్స్ క్లబ్ నేతలు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, చల్లా ముని కృష్ణయ్య, కృష్ణంరాజు, కేఎల్ మూర్తి,రామచంద్ర రాజు, వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సుకుమార్ రాజు, సభ్యులు చంద్రమోహన్, నిరంజన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మూతబడిన 2 బార్ల కేటాయింపు ఖరారు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం జిల్లా:**ఖమ్మం లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావులను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్



వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్




సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి



**కొండాపురం:**కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పైన చర్యలు తీసుకోవాలని వారికి వత్తాసు పలుకుతున్నటువంటి డి సి ఓ ని సస్పెండ్ చేయాలని కోరుతూ కడప కలెక్టరేట్ వద్ద విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన అనంతరం డిఆర్ఓ గారికి వినతిపత్రం సమర్పణ. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరునాల శివకుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సైకిల్ రాజేందర్ ప్రసాద్ పిఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కడుమూరు లక్ష్మీదేవి నేత్రదానం





**పులివెందుల:**పులివెందుల పట్టణం కదిరి రోడ్ లోని నాగయ్య ఆశ్రమంలో నివాసం ఉంటున్న కడుమూరు లక్ష్మీదేవి (50 సంవత్సరాలు) మంగళవారం మరణించడం తో ఆశ్రమం నిర్వాహకులు రమాదేవి, అంధుల ఆశ్రమం నిర్వాహకులు రామ్ మోహన్ , వెంకటేష్, వెంకటమ్మ, గంగమ్మ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీశ్ తో కలిసి అంధుల ఆశ్రమం వెళ్ళి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులకు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# కొనసాగుతున్న టిడిఆర్ బాండ్ల మేళా...

**-అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి.......**

**తిరుపతి జిల్లా:**తిరుపతి నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు నిర్వహిస్తున్న టిడిఆర్ బాండ్ల మేళా కార్యక్రమం కొనసాగుతోందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల 5 వ తేదీ నుండి నగరపాలక సంస్థ కార్యాలయంలో టిడిఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన విషయం విదితమే. ఈ మేళాలో సుమారు 200 దరఖాస్తుల వరకు పరిశీలించడం జరిగిందని తెలిపారు. అర్హత ఉన్న వారికి టీడీఆర్ బాండ్లు పంపిణీ కూడా చేశామని తెలిపారు. మిగిలిన వారి యొక్క దరఖాస్తుల పరిశీలన, రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు విచ్చేసి తమ భూములకు సంబంధించిన పత్రాలను అందజేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. డీసీపీ మహా పాత్ర, ఏసిపి లు, ప్లానింగ్ సెక్రటరీ లు అందరూ నగరపాలక సంస్థ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.



# సీసిఎస్ పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**కొత్తగూడెం జిల్లా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని మంగళవారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయి ని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికం గా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నగదు రివార్డులు మరి యు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా ,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భం గా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది రవి,విజయ్, రామకృష్ణ, భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్

**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 29:** చేగుంట మండలం కర్నాల పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈ జీఎస్ ,నిధుల ద్వారా మంజూరు అయిన 10 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,ఈ కార్యక్రమం లో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సండ్రుగు శ్రీకాంత్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుర్మా లక్ష్మి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు లింగం , ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్,మావీన్, రాజు, సునీల్, శ్రీవాస్,సీనియర్ నాయకులు మహేష్,అశోక్, నాగరాజు, నర్సిములు ,తదితరులు పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ జయ చంద్రా రెడ్డి



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 29:** చేగుంట మండలం కర్నల్ పల్లి (చిన్నశివనూరు)గ్రామంలోని పీఏసీ కేంద్రా న్ని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రరెడ్డి పరిశీలించడం జరిగింది,సందర్భంగా కేంద్రంలోని రిజిస్టర్లను,పంటసేకరణ ప్రిధానం,నాణ్యత పరీక్షలు, చెల్లింపు ప్రక్రియ గురించి సమగ్రంగా పరిశీలించారు.రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగు తున్నాయా లేదా అని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న సిబ్బందితో మాట్లాడి సేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. అదేవిధంగా,కేంద్రంలో రైతులకు,హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల ని ఆదేశించారు.లారీల కొరత ఉన్నందున, రైతులు ట్రాక్టర్లతో రవాణా చేయుటకు ముందుకు వొస్తే, అద్దె చెల్లిస్తామని తెలిపారు.ఇట్టి పర్యవేక్షణలో రైతులు,చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్,రె వెన్యూ ఇన్స్పెక్టర్ విజయేందర్ రెడ్డి,ఏపీఎం నర్సమ్మ,మండల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష,ధర్నా జయప్రదం చేయండి. : కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ




**సత్తుపల్లి ఏప్రిల్ 29:**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, వైద్య సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేసీసీ ఆధ్వర్యంలో నేడు జరుగు నిరసన దీక్ష మరియు ధర్నాను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) అనుబంధం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పీ ఎస్ సి డబ్ల్యు యు) సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్ ఎస్ కె కె ఎస్) ఆధ్వర్యంలో కిష్టారం ఓసి, సమంత క్యాంప్ లో ప్రచారం నిర్వహించి గ్రూప్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అమర్లపూడి శరత్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి .మధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకైక పెద్ద పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను నిరంతరం దోపిడీ చేస్తున్నారని,కార్మిక చట్టాలను సింగరేణిలో అమలు కాని యటం లేదని, కోల్ ఇండియా ఒప్పందం ప్రకారం రావలసిన హై పవర్ కమిటీ వేతనాలను సైతం అమలు చేయట్లేదని వారు అన్నారు.కార్మికుల శ్రమను దోచుకుంటూ లాభాలు సంపాదిస్తున్నారని, ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఒక్క పైసా కూడా పెరగలేదని ఈ క్రమంలో సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికు ల బక్కపై కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మరియు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని దీనికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నా ము. ఈ కార్యక్రమంలో రవి, వెంకటేష్, కట్ల ప్రసాద్, గిగా సురేష్, ప్రకాష్, నాగేష్, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు..

# యజమాని నిర్లక్ష్యంతో.... ముగ్గురు భవన కార్మికులు దుర్మరణం......



**తిరుపతి జిల్లా:** మంగళం సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనం పై నుండి భవన నిర్మాణ కార్మికులు ముగ్గురు కిందపడి దుర్మరణం చెందిన ఘటనలో వెనువంటనే స్పందించి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ తిరుపతి, ఏప్రిల్29: తుడా లేఅవుట్ నందు నిర్మాణంలో ఉన్న భవనం పైనుండి ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు కిందపడి నేటి మంగళవారం దుర్మరణం పాలైన ఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సత్వరమే స్పందించి చర్యలు చేపట్టారు.ఈ నేపథ్యంలో తుడా అప్రూవల్ మార్చి అంతస్తుల వరకే ఉండగా ఐదంతస్తుల వరకు భవనం నిర్మిస్తున్న భవన యజమాని పై కేసు నమోదుకు చర్యలకు ఆదేశించామని తెలిపారు. విధులు పట్ల అలసత్వం వహించిన సంబంధిత పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తున్నట్లు, అలాగే సంబంధిత ఈవోపీఆర్డి కి షోకాజ్ నోటీసు జారీకి ఆదేశించామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# దొంగలు దొరికారు



**పులివెందుల న్యూస్:** పులివెందుల మునిసిపాలి పరిధిలోని వెంకటాపురం తోటలలో దొంగలు హల్చల్ పైపులు కేబుల్ వైర్లు కోసం వచ్చిన దొంగలను అక్కడ ఉన్నటు వంటి రైతులు పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు.లక్షల విలువ చేసే మోటార్లను వైర్లను దొంగతనం చేశారని రైతులు లబోదిబోమంటున్నారు.

# ఆదివాసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం



**కొత్తగూడెం జిల్లా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే చర్ల మండలం ఎర్రం పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రం పాడులో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ పాల్గొన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు,చిన్న పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారథ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై లు కేశవ,కార్తీక్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలుగుదేశం పార్టీ కార్యకర్త, మండల వెంకట రాజు కు ఘన నివాళి



**మైలవరం ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు ఎస్సీ కాలనీలో మండల వెంకటరాజు పెద్దకర్మ కర్మ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. మంగళవారం నాడు వారి స్వగృహం నందు, మండల వెంకట రాజు చిత్రపటానికి పూలమాల వేసి,ఘన నివాళులర్పించడం వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు,మాజీ సర్పంచ్ మిరియాల లక్ష్మణరావు మరియు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకం



**అరకులోయ:** సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్బి. వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక అక్షయ ఇన్ సమావేశ మందిరంలో సీనియర్ పాత్రికేయల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలుస్తూ సమాజాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్న పాత్రికేయులు ఏ విధంగా తమ బాధ్యతలు నిర్వర్తించాలో,సంఘ పరంగా, సమాజ పరంగా ఎలా గౌరవ ప్రధంగా మెలగాలో ప్రజా అభివృద్ధి దిక్సూచికి ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులతో ఎలా ఉండాలో అనే అంశాలపై సవ్యవరంగా వివరించారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి రావుపల్లి రవి మాట్లాడుతూ త్వరలోనే అరకులోయ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక జరగనుంది అన్నారు.ఎన్నిక అనంతరం జిల్లా స్థాయి కార్యవర్గ ఎన్నిక కూడా జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ ప్రత్యేక సమావేశంలో అరకులోయకు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఐటిఐలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం.. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు.



**అరకులోయ:** అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలలో వివిధ ట్రేడ్లలో శిక్షణ పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు స్థానిక పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఆర్ఐటిఐ)ప్రిన్సిపల్,కన్వీనర్ డి.వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎలక్ట్రీషన్,డీజిల్ మెకానిక్, కార్పెంటర్,వెల్డర్, ప్లంబర్,మోటార్ మెకానిక్, డ్రాఫ్ట్మెన్ సివిల్, కోప,ఎలక్ట్రానిక్ మెకానిక్ ట్రేడ్లలో ప్రవేశం పొందగోరే అభ్యర్థులు ఈనెల 29వ తేదీ నుండి వచ్చే మే నెల 24వ తేదీలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. Iti.ap.gov.in అనే వెబ్సైట్ నుండి దరఖాస్తులు అప్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అప్లికేషన్ సబ్మిట్ అయిన తర్వాత రిజిస్ట్రే షన్ నెంబర్ జనరేట్ అవుతుందని దీనిని ప్రింట్ తీసుకొని అభ్యర్థులు భద్రంగా ఉంచు కోవాలని ఆయన తెలియజేశారు.ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థు లు సమీపంలోని ఏ ప్రభు త్వ ఐటిఐ వద్దనైన ధ్రువపత్రాలు వెరిఫికేషన్ చేయించు కోవచ్చని ఆయన తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్కు ముందు అభ్యర్థులు ఎస్ఎస్సి మార్కుల లిస్ట్ ఆధారంగా ఆధార్ కార్డుతో ఫోన్ నెంబర్ లింక్ చేయించుకోవాలని ఆయన అన్నారు.సర్టిఫికెట్లు వెరిఫికే షన్ అనంతరం కౌన్సిలింగ్ తేదీ సమయం తదితర వివరాలు అభ్యర్థుల ఫోన్లకు మెసేజ్ రూపంలో వస్తాయని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 9676536363, 9494377802 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చని ప్రిన్సిపల్,కన్వీనర్ డి.వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు.

# మండలంలో పదవ తరగతి టాపర్లకు విక్టరీ స్టడీ సర్కిల్ లో అభినందన సభ...



**కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనం దూరు మండలం 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో మండలస్థాయిలో జెడ్.పి .హెచ్ స్కూల్ విద్యార్థిని లంక పూర్ణిమ 581 మార్కులతో మొదటిస్థానం, అల్లిపూడి కె.జి.బి.వి విద్యార్థిని అనిమిరెడ్డి అలేఖ్య 573 మార్కులతో ద్వితీయ స్థానం, బొద్దవరం జెడ్. పి. హైస్కూల్ విద్యార్థి పొన్నాడ భార్గవ్ 569 మార్కులతో తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.వీరి సాధించిన ఘనతను ప్రశంసిస్తూ కోటనందూ రు విక్టరీ స్టడీ సర్కిల్ అధినేత పి. చిన్ని విక్టరీ స్టడీ సర్కిల్ లో అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా యువనాయకు లు శ్రీ కృష్ణారావు , ఎంపీపీ లగుడు శ్రీనివాసరావు మరియు అల్లిపూడి కె.జి.బి.వి ప్రిన్సిపాల్ శ్రీమతి జి. రాజేశ్వరి పాల్గొని విద్యార్థులకు మెమెంటో మరియు ప్రశంసా పత్రాలను అందచేసి అభినందించారు. ముఖ్యఅతి ధులు మాట్లాడుతూ ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్ స్థాయి విద్య ప్రభుత్వ స్కూల్ లో లభిస్తుంది అని ఈ విద్యార్థులు సాధించిన ప్రగతి ద్వారా మనం గ్రహించవచ్చు అని కొనియా డారు.మరిన్ని ప్రశంసలను పొందే స్థాయిలో మీరు ఉన్నత చదువులు అభ్యసించాలని విద్యార్థు లుకు సూచించారు.ఈ ప్రశంసా కార్యక్రమంను ఏర్పాటుచేసిన విక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞత లు తెలియచేసారు.




# ఏలూరు జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

**జంగారెడ్డిగూడెం:** ఈగల్ టీమ్ మరియు ఏలూరు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో భారీగా గంజాయి పట్టివేత అక్రమ మత్తు పదార్థాల రవాణాకు గట్టి దెబ్బగా, ఈగల్ టీమ్ (యాంటీ గంజాయి యూనిట్) ఐజీ ఏకే రవి కృష్ణ ఐపీఎస్ మరియు ఎస్పీ ఆధ్వర్యంలో, ఏలూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ (ఐపీఎస్)ల పర్యవేక్షణలో ఒక ముఖ్యమైన సంయుక్త ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమాచారం జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ బాబు అందించిన విశ్వసనీయ ఇంటెలిజెన్స్ ఆధారంగా, స్థానిక పోలీసులతో కలిసి ఈగల్ టీమ్ కలిసి అంశాలను సమన్వయంగా అమలు చేసింది. ఏప్రిల్ 29వ తేదీ ఉదయం 6:30 గంటల సమయంలో, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్కు చెందిన ఎస్ఐ ఎస్.కె . జబీర్ మరియు ఈగల్ టీమ్కు చెందిన ఆర్ఎస్ఐ నేతృత్వంలో, %చీ౦-516ణ%లో దేవరపల్లి నుండి తల్లాడ వైపుగా వెళ్లే మార్గంలోని మార్కెట్ యార్డు చెక్ పోస్టు వద్ద అనుమానాస్పదమైన రెండు వాహనాలను ఆపి తనిఖీ చేశారు.ఈ తనిఖీలో గంజాయి అక్రమ రవాణాలో పాల్గొన్న ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు:మనం చంద్రదొర ఏ దొరబాబు (కాకినాడ జిల్లా) - సరఫరాదారు



ఈపు ధనరాజ్ (అనకాపల్లి జిల్లా) - సరఫరాదారు
నాయుడు రాజా (కాకినాడ జిల్లా) - రవాణాదారుడు
బొంతు దుర్గా సతీష్ (కాకినాడ జిల్లా) - రవాణాదారుడు
కుడితి చిన్ని (కాకినాడ జిల్లా) - రవాణాదారుడు
వీరు గంజాయిని టాటా యోధ వాన్ (AP39 VB 2612) మరియు మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్ (AP39 DU 3815) లలో అక్రమంగా రవాణా చేస్తున్నారు.

పట్టుబడిన సొత్తు:
మొత్తం 394.795 కిలోల గంజాయి - 189 ప్యాకెట్లు,12 ప్లాస్టిక్ బస్తాలలో రవాణా కోసం ఉపయోగించిన రెండు వాహనాలు నాలుగు మొబైల్ ఫోన్లు ఈ ఘటనపై జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్లో Cr. No. 161/2025, U/S 8(c) r/w 20(b)(ii)(C) NDPS చట్టం కింద కేసు నమోదు చేయబడింది. నిందితులను రిమాండ్కు పంపనున్నారు.పట్టుబడిన గంజాయి సుమారు రూ. 39,47,950/- విలువచేసేంతగా అంచనా వేయబడింది.తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ఇతర నిందితులు ు సరఫరాదారు, రవాణాదారు, కొనుగోలుదారులను త్వరలో అరెస్ట్ చేసే అవకాశముంది. ప్రశంసలు:ఈ ఆపరేషన్ ను కచ్చితంగా అమలు చేసిన జంగారెడ్డిగూడెం సీఐ వి. కృష్ణ బాబు మరియు ఎస్ఐ ఎస్కె. జబీర్లను, ఈ క్రింది సిబ్బంది సహకారంతో ఐ జి ఈగల్ ఏకే రవి కృష్ణ ఐపీఎస్ మరియు ఏలూరు జిల్లా ఎస్పీ వారు ప్రశంసించారు: ఆర్ ఎస్ ఐ (ఈగల్ టీమ్) ఏ ఎస్ ఐ. ఎన్.వి. సంపత్ కుమార్హెడ్ కానిస్టేబుల్ ఎన్.ఉమా మహేశ్వరరావు కానిస్టేబుళ్లు ఎన్. రమేష్ మరియు బి. రాజశేఖర్ఈ పోలీసు సిబ్బంది అంకితభావంతో చూపిన పోరాటం ప్రశంసనీయమైనది

# నీట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

**ఏలూరు జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో పరీక్షకు హాజరు కానున్న 1200 మంది అభ్యర్థులు.. పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు మాత్రమే అనుమతించబడుతుంది..**

**ఏలూరు:-** ఏలూరు జిల్లాలో మే 4న నీట్ యూజి (నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నీట్ యూజి జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4వ తేదీన జరిగే నీట్ పరీక్షకు ఏలూరులోని కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూల్, దెందులూరు మండలం గోపన్నపాలెం లోని కేంద్రీయ విద్యాలయం, గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షకు 1200 మంది విద్యార్థులు హజరవుతున్న నేపద్యంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష మే 4వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఉదయం 11.00 గంటల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు.పరీక్షా పేపర్లు తెచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన



పరీక్షా పేపర్లను ఆల్ సూపరింటెండెంట్లు పోలీసు వారి సహకారంతో తీసుకురావాలని సూచించారు.దివ్యాంగ విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో వీల్ చైర్లు, సహాయకులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం పరిధిలో 144వ సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపులు, త్రాగునీటి వసతి కల్పించడంతోపాటు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు అనుమతించబడవన్నారు.కేవలం అడ్మిట్ కార్డుతో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పన్నులు తదితరాలు పరీక్షా కేంద్రంలో అందించబడతాయన్నారు. పరీక్షల నిర్వహణకు సిటీ



కో-ఆర్డినేటర్గా కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ వ్యవహరిస్తారన్నారు. పోలీస్ శాఖ తరపున ఏలూరు డిఎస్పీ, విద్యాశాఖ తరపున జిల్లా విద్యాశాఖ అధికారి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఉంటారని,ప్రతి పరీక్షా కేంద్రానికి తహశీల్దార్లు మెజిస్ట్రేరియల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. వీరు పరీక్ష ముందురోజు ఆయా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మహిళా పోలీసులను కూడా నియమించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సిటి కో-ఆర్డినేటర్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ బూర్ సింగ్ మీనా, డిఇఓ యం. వెంకటలక్ష్మమ్మ, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, తహశీల్దార్లు జి.వి. శేషగిరి, బి. సుమతి, ఎన్ఐసి డిఐవో బి. భానుప్రకాష్, ఆయా పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాల్స్, విద్యుత్, ఆయా బ్యాంకుమేనేజర్లు పాల్గొన్నారు.

# అప్పనంగా దోచేయడాన్ని కూటమి ప్రభుత్వం కొమ్ముకాయడం దుర్మార్గం..

**భారత్ ఆదివాసీ పార్టీనేత డాక్టర్ రామకృష్ణ డిమాండ్..**

**అనంతగిరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం భీంపోలు పంచాయతీ సరియపల్లిలో అరసెంటు భూమి కూడా కేటాయించే అర్హత కూడా కూటమి ప్రభుత్వానికి లేదు.విషయానికి వచ్చేసరికి అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బీంపోలు పంచాయితీ సరియపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 69/5 లో ఎ1-50 సెంట్లు భూమి మామిడి రాధమ్మ జిరాయితీభూమి తాత్త ముత్తాతల కాలం నుండి సాగు చేస్తున్నారు.ఆ భూమిలో అరటి మొక్కలు వేసి తోటలు పెంచుతుండగా ఇటోర్ వెంచర్ యజమాని బి నగేష్ రైతులు వేసిన కంచెలను జేసిబిలతో ధ్వంసం చేస్తూ భూములు ఆక్రమించుకొంటున్నాడు. గిరిజనేతరుడు బి.నగేష్ కు వేల కోట్ల రూపాయలు భూములు కట్టబెడతారా అంటూ అ కే



ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక,మట్టి, లిక్కర్,మైనింగ్,రాజధాని పనుల్లో ముఖ్యంగా అనంతగిరి ఆదివాసీ గిరిజన భూముల్లో అన్యాక్రాంతం సైతం అవినీతి విలయ తాండవం చేస్తోందన్నారు.ఆదివాసీ భూములు ప్రభుత్వంలోని పెద్దలకు వారి సన్నిహితులకు కారుచౌకగా భూములు కట్టబెట్టేస్తున్నారని రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.బి నగేష్ అరాచకాలను కూటమి నాయకులు కొమ్ము కాస్తున్నరు. కూటమి మౌనం ఆదివాసుల ఆగ్రహం దీనిమీద ఎల్లోమీడియా ఎందుకు మాట్లాడటం లేదు?ఏపీ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందో లేదో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.రామకృష్ణ స్థానిక రెవిన్యూ పెద్దలు చెప్పేవి గొప్ప మాటలని, చేసేది మాత్రం శూన్యమన్నారు. ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్, దౌర్జన్యాలు చేస్తుంది.అధికారాన్ని అడ్డు పెట్టుకొని జులుం చేస్తుంది. ఈ ప్రభుత్వ అలసత్వం, నిర్వాకం వలన రాబోయే ఆదివాసుల తరానికి ముప్పు వాటిల్లుతుంది.రానున్న రోజుల్లో ఆదివాసులు విల్లంబులతో గిరిజనేతరుడు ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్నమని డాక్టర్ రామకృష్ణ డిమాండ్ చేసారు.

# ఆడబిడ్డలు స్వశక్తితో రాణించి రాష్ట్రప్రగతిలో కీలకభాగస్వాములు కావాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- బీసీ, ఈబీసీ మహిళల స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమంలో ప్రత్తిపాటి**
**- గృహిణులకోసం త్వరలోనే ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానం తీసుకురానుంది : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట:** ఆడబిడ్డలు ఇంటికే కాకుండా సమాజానికి కూడా వెలుగులు పంచాలంటే, స్వశక్తితో రాణిం చాలని అప్పుడే రాష్ట్రప్రగతిలో వారు కీలక భాగస్వాములు కాగల రని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్, ఈ.డబ్ల్యూ.ఎస్ కార్పొరేషన్ సహకారంతో యడ్లపాడులో ప్రారంభమైన ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతుల్ని మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. శిక్షణా తరగతులకు వచ్చిన మహిళలతో మాట్లాడిన ప్రత్తిపాటి, వారి కుటుంబాల స్థితిగతులు తెలుసుకొని జీవన ప్రమాణాలు







పెంపునకు పలు సూచనలు చేశారు. టైలరింగ్ తో పాటు, అనుబంధ పనుల్ని నేర్చుకొని, కుట్టుపనిలో బాగా రాణించాలని, మీకు మీరు ఉపాధి పొందడమే గాక, చుట్టూఉండేవారికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లాలని ప్రత్తిపాటి తెలిపారు. పేద కుటుంబాలను వృద్ధిలోకి తీసుకురావడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు పి-4 విధానాన్ని తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా ధృఢనిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గృహిణులు తమకు ఆసక్తిఉన్న అంశంలో శిక్షణ పొంది, తమలోని ప్రతిభతో కుటుంబాలను బాగుచేసు కోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఆ దిశగా ఆలోచించే మహిళల కోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం త్వరలోనే వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానాన్ని తీసుకురానుందని ప్రత్తిపాటి చెప్పారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కామినేని సాయి బాబు,రాఘవరావు, పోపూరి రామారావు, వెంకట రత్తయ్య, కుర్ర రత్తయ్య, తోకల రాజేష్, నక్కా పోతురాజు, అంజేశ్వరరావు, అనితా భాయి, ఎంపీడీవో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పెహల్గాం అమరులకు నివాళిలర్పించిన జనసేన ఎమ్మెల్యేలు....



**పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు....**

**భీమవరం:** జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మంగళగిరి సికె కన్వెన్షన్లో పెహల్గాం అమరులకు జనసేన ఎమ్మెల్యేలు నివాళిలర్పించారు.రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పెహల్గాం అమరులకి నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి 2 నిమిషాలు మౌనం పాటించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.

# వరుసగా రెండో రోజు లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు..

భారత స్టాక్ మార్కెట్ నేడు (ఏప్రిల్ 29న) కూడా రెండో రోజు లాభాలతో మొదలైంది. ప్రపంచ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలు, భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు, సుంకాల పరంగా ఉన్న అనిశ్చితి వంటివి మార్కెట్లపై ఈరోజు కొంత ప్రభావం చూపినట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో సెన్సెక్స్ 167.62 పాయింట్లు పెరిగి 80,385.99 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 50 62.55 పాయింట్ల లాభంతో 24,391.05 వద్ద ప్రారంభమయ్యింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 250 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 413 పాయింట్లు పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే వేల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు.



టాప్ 5 స్టాక్స్ఈ క్రమంలో భారత్ ఎలక్ట్రికల్, ట్రెంట్, రిలయన్స్,లార్సెన్, టాటా మోటార్స్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, నెస్లే, అల్ట్రాటెక్ సిమెంట్, సిప్లా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, నిఫ్టీ స్మాల్ క్యాప్ సూచీలు కూడా ఈ రోజు మిశ్రమమైన ట్రెండ్‌ను చూపిస్తున్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.5% పెరిగింది, అలాగే నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.8% లాభాన్ని నమోదు చేసింది. ఈ సూచీలు చిన్న, మధ్య తరగతి కంపెనీలకు సంబంధించినవి. వాటిలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మార్కెట్ కోసం మంచి అవకాశాలను చూడవచ్చు.మంగళవారం, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ తన క్యూ4 ఫలితాలను ప్రకటించిన తర్వాత ఈ సంస్థ షేరు ధర దాదాపు 10% పెరిగింది. మార్చి 2025 త్రైమాసికంలో రూ.550 కోట్ల నికర లాభం నమోదు చేసి, గత ఏడాది కన్నా 25% వృద్ధి సాధించింది. ఇప్పుడు, హౌసింగ్ ఫైనాన్స్ షేర్లు రూ.1,085.4 వద్ద గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ప్రాథమిక మార్కెట్లలో కూడా అనేక ఆసక్తికరమైన పరిణామాలు ఉన్నాయి. అథర్ ఎనర్జీ (ప్రారంభ రోజున 16% సబ్‌స్క్రైబ్) ఇప్పటికి మంచి స్పందనను పొందింది. ఐవేర్ సప్లైచైన్ సర్వీసెస్ రెండో రోజులోకి ప్రవేశించడంతోపాటు, అరుణయ ఆర్గానిక్స్ ఒనిక్ ఇండస్ట్రీస్ కూడా సబ్‌స్క్రిప్షన్ కోసం సిద్ధంగా ఉన్నాయి.మార్కెట్‌లో అనిశ్చితి, ఉద్రిక్తతఇప్పటికే ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు కొంతమేర ప్రపంచ సంకేతాల మధ్య మిశ్రమంగా ఉన్నాయి. భారత్, పాకిస్తాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు, అలాగే వాణిజ్య టారిఫ్ ఉన్న అనిశ్చితి మార్కెట్ మీద ప్రభావం చూపించవచ్చు. అయితే, వాణిజ్య సంబంధాలపై ఎన్నో అనిశ్చితులు ఉన్నప్పటికీ, మార్కెట్ ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతుండటం విశేషం. ఈ రోజు మార్కెట్‌ను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. పెట్టుబడులు పెట్టే ముందు అనిశ్చితులను దృష్టిలో పెట్టుకొని, శ్రద్ధగా నిర్ణయాలు తీసుకోవాలి.

# మళ్లీ పుంజుకున్న బంగారం, వెండి ధరలు



దేశవ్యాప్తంగా రేపు (ఏప్రిల్ 30న) అక్షయ తృతీయ పండుగ జరగనుంది. ఈ సందర్భంగా నేడు మీరు పసిడి లేదా వెండి కొనుగోలు చేయాలని చేస్తున్నారా. అయితే నేటి ధరల గురించి మాత్రం తప్పక తెలుసుకుని వెళ్లండి. ఈ క్రమంలో ఏప్రిల్ 29న గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 11.26 గంటలకు 24 క్యారెట్ల బంగారం ధర మళ్లీ పెరిగి రూ. 97,970 స్థాయికి చేరుకుంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 89,800గా కలదు. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో 24 గోల్డ్ రేటు రూ. 98,120 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 89,950గా కలదు.నేటి వెండి ధరలుఇదే సమయంలో వెండి రేట్లు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.100 పెరిగి రూ.100,500 స్థాయికి చేరుకుంది. మరోవైపు హైదరాబాద్, విజయవాడలో రూ. 111,000 ఉండగా, చెన్నైలో రూ.111,000, పూణేలో రూ.100,500, బెంగళూరులో రూ.100,500 పరిధిలో ఉంది. స్టాక్ మార్కెట్లు ప్రారంభమైన తర్వాత బంగారం, వెండి రేట్లలో మార్పులు జరిగే అవకాశం ఉంది. కాబట్టి వీటిని కొనుగోలు చేసే ముందు వీటి ధరలను తప్పక తెలుసుకోవాలి.

గోల్డ్ స్వచ్ఛత విషయంలో..బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు, క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే, బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 24 క్యారెట్ల బంగారం అత్యంత స్వచ్ఛమైనది అయినప్పటికీ, 24 క్యారెట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయలేమని దయచేసి గమనించండి.

# రిలయన్స్ జోరు మార్కెట్లో హుషారు

**ముంబై:** భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం భారీగా లాభపడ్డాయి. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా గత వారాంతంలో ఏర్పడిన నష్టాలను పూర్తిగా పూడ్చుకోగలిగాయి. సెన్సెక్స్ 1,005.84 పాయింట్లు (1.27 శాతం) ఎగబాకి 80,218.37 వద్దకు చేరగా.. నిఫ్టీ 289.15 పాయింట్ల (1.20 శాతం) వృద్ధితో 24,328.50 వద్ద ముగిసింది. అంచనాలను మించిన ఆర్థిక ఫలితాలు ప్రకటించిన రిలయన్స్ ఇండస్ట్రీస (ఆర్ఐఎల్)తో పాటు బ్యాంకింగ్, ఫార్మా, ఎనర్జీ, ఆటో రంగ షేర్లలో మదుపరులు భారీగా కొనుగోళ్లు జరపడం ఇందుకు దోహదపడింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల(ఎఫఐఐ) పెట్టుబడులు కొనసాగడమూ మార్కెట్‌కు కలిసివచ్చింది. ఈ అనూహ్య ర్యాలీలో ఈక్విటీ మదుపరుల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.52 లక్షల కోట్లు పెరిగి రూ.426.10 లక్షల కోట్ల(5 లక్షల కోట్ల డాలర్లు)కు చేరింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 రాణించాయి. మార్కెట్ దిగ్గజంఆర్ఐఎల్ షేరు ఏకంగా 5.27 శాతం ఎగబాకి సూచీ



టాప్ గెయినర్‌గా నిలిచింది. సన్‌ఫార్మా 3.08 శాతం లాభపడగా.. టాటా స్టీల్, ఎం అండ్ ఎం, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు 2 శాతానికి పైగా పెరిగాయి. హెచ్‌సీఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్ మాత్రం ఒక శాతానికి పైగా నష్టపోయాయి.బీఎసఈలోని మిడ్‌క్యాప్ సూచీ 1.34 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.39 శాతం వృద్ధి నమోదు చేశాయి. రంగాలవారీ సూచీల్లో ఎనర్జీ 3.02 శాతం లాభపడింది. ఆయిల్ అండ్ గ్యాస్ 2.90 శాతం పెరిగింది. క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, మెటల్, బ్యాంకెక్స్, రియల్టీ సూచీలు 1.93 శాతం వరకు పెరిగాయి. ఐటీ, ఫోకస్డ్ ఐటీ ఇండెక్స్ మాత్రం నేలచూపులు చూశాయి.రూ.93,000 కోట్లు పెరిగిన ఆర్ఐఎల్ విలువసెన్సెక్స్‌లో అత్యధిక వెయిటేజీ కలిగిన ఆర్ఐఎల్ షేరు 5 శాతానికి పైగా పుంజుకోవడంతో కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులోనే రూ.92,629 కోట్లు పెరిగి దాదాపు రూ.18.52 లక్షల కోట్లకు చేరకుంది. 2024 జూన్ 3 తర్వాత ఆర్ఐఎల్ షేరుకిదే అతిపెద్ద ఒక్కరోజు లాభం. ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ మెరుగైన లాభాలు ప్రకటించడం ఇందుకు తోడ్పడింది.ఎల్‌జీ ఇష్యూ వాయిదాదక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ తన భారత అనుబంధ విభాగమైన ఎల్‌జీ ఇండియా ఐపీఓను వాయిదా వేసుకున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. వచ్చేనెల రెండో వారంలో ఇష్యూను ప్రారంభించాలని కంపెనీ భావించినప్పటికీ, స్టాక్ మార్కెట్లో ఒడుదుడుకుల నేపథ్యంలో కనీసం 3 నెలలు ఆగాలని నిర్ణయించుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.

# ఎస్ఐపీ, లంప్సమ్ విధానాల్లో ఏది బెస్ట్ వాటి మధ్య తేడాలను తెలుసుకోవాల్సిందే



సాధారణంగా పెట్టుబడి ప్రధాన ఉద్దేశం అధిక ఆదాయం సంపాదించడమే. కాబట్టి సక్రమమైన వ్యూహాలు, మార్కెట్ పై అవగాహన అవసరం. దీనికోసం పెట్టుబడిదారులు ఎందుకు, ఎలా, ఎక్కడ అనే విధానంలో ముందుకు వెళ్లాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ఎందుకు అనే మీ ఆర్థిక లక్ష్యం, ఎలా అనేది మీకు వచ్చే నగదుపై ఆధారపడి ఉంటుంది. అంటే సిప్, లంప్సమ్ విధానాల్లో పెట్టుబడి పెట్టడం, చివరిగా ఎక్కడ అంటే రాబడినిచ్చే ఫండ్స్ ను ఎంపిక చేసుకోవడం. ఈ మూడింటినీ సక్రమంగా నిర్వహిస్తే మీ ఆర్థిక విజయానికి తిరుగు ఉండదు.ప్రతినెలా వాయిదాల రూపంలో పెట్టుబడి పెట్టే విధానాన్ని సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్) అంటారు. అలా కాకుండా ఒకే సారి డబ్బును ఇన్వెస్ట్ చేస్తే దాన్ని లంప్సమ్ అంటారు. ఈ రెండు మధ్య తేడాల్లోకి వెళితే.. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి సిప్ లు ఉపయోగపడతాయి. అస్థిర మార్కెట్ల పరిస్థితుల్లో ఇవి మంచి ఎంపికగా మారతాయి. ఎందుకంటే రూపాయి విలువ తగ్గినప్పుడు మీరు మరిన్ని యూనిట్లను కొనుగోలు చేయవచ్చు. నెలవారీ ఆదాయం పొందే వారికి సిప్ లు మంచి ఎంపిక. అయితే సిప్ లను కాలానుగుణంగా పెంచుకుంటూ వెళ్లకపోతే మీరు అనుకున్న ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోలేకపోవచ్చు.లంప్సమ్ పెట్టుబడులు మరో రకమైన ప్రయోజనం కలిగిస్తాయి. ఒకేసారి పెద్దమొత్తంలో పెట్టుబడి పెడితే దానికి అనుగుణంగా రాబడిని ఇచ్చే మార్గాలను ఎంపిక చేసుకోవచ్చు. వాటిలో లాభదాయకమైన దానిలో ఇన్వెస్ట్ చేయవచ్చు. అంటే వన్ టైమ్ ఇన్వెస్ట్ మెంట్ అన్నమాట. తక్కువ సమయంలో పని పూర్తవ్వడంతో పాటు ప్రతి నెలా ఆలోచించే అవసరం ఉండదు. అయితే ఏకమొత్తంలో పెట్టుబడి పెట్టడం వల్ల రిస్క్ కూడా ఎక్కువే ఉంటుంది.

# వైభవ్ చిన్నప్పటి ఫొటో సంజీవ్ గోయెంకా ఏమన్నారంటే



ఐపీఎల్‌లో అతి చిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా రాజస్తాన్ రాయల్స్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ రికార్డు నెలకొల్పాడు. అలాగే 14 ఏళ్ల వయసులో వైభవ్ సూర్యవంశీ చేసిన సెంచరీ ఐపీఎల్ చరిత్రలోనే రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ. దీంతో ఈ 14 ఏళ్ల కుర్రాడు ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు. 14 ఏళ్లకే అమోఘమైన ప్రతిభతో అందర్నీ తన వైపు తిప్పుకున్న ఈ కుర్రాడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైభవ్ చిన్నప్పటి ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఆ ఫొటోపై లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకా సంతోషం వ్యక్తం చేశారు. వైభవ్‌కు ఆరేళ్ల వయసున్నప్పుడు 2017లో అప్పటి పుణె సూపర్ జెయింట్స్ జట్టుకు మద్దతు తెలుపుతూ స్టేడియంకు వచ్చాడు. ఆ జట్టు జెర్సీ వేసుకుని తండ్రితో కలిసి ఫొటో తీసుకున్నాడు. ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫొటోను సంజీవ్ గోయెంకా రీ ట్వీట్ చేశారు. అప్పటి పుణె సూపర్ జెయింట్స్ జట్టుకు సంజీవ్ గోయెంకా యజమాని అనే సంగతి తెలిసిందే. దీంతో ఆయన వైభవ్‌కు ధన్యవాదాలు తెలిపి అతడి ఇన్నింగ్స్‌ను ప్రశంసించారు.లిగత రాత్రి వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్‌ను ఎంతో ఆశ్చర్యంతో వీక్షించాను. ఈ రోజు ఉదయం ఆరేళ్ల వైభవ్ 2017లో అప్పటి పుణె సూపర్ జెయింట్స్ జట్టును ఉత్సాహపరుస్తున్న ఫొటోను చూశాను. ధన్యవాదాలు వైభవ్. నీకు నా మద్దతు, శుభాకాంక్షలు లి అని సంజీవ్ గోయెంకా ట్వీట్ చేశారు.

# మా అమ్మ రోజుకు మూడు గంటలే నిద్రపోయేది..



వైభవ్ సూర్యవంశీ ఈ 14 ఏళ్ల కుర్రాడు తన అద్భుత సెంచరీతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ కుర్రాడి ట్యాలెంట్‌కు ఫిదా అవతున్నారు. 14 ఏళ్లకే అమోఘమైన ప్రతిభతో అందర్నీ తన వైపు తిప్పుకున్న ఈ కుర్రాడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తు న్నారు. సోమవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన వైభవ్ 35 బంతుల్లోనే వేగవంతమైన సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. ఇషాంత్ శర్మ దగ్గర్నుంచి రషీద్ ఖాన్ వరకు అందరి బౌలింగ్‌లోనూ బౌండరీల వర్షం కురిపించి నివ్వెరపరిచాడు వైభవ్ సూర్యవంశీ క్రికెట్ డ్రీమ్ వెనుక అతడి తల్లిదండ్రుల కష్టం ఎంతో ఉంది. బీహార్‌కు చెందిన వైభవ్‌కు చిన్నప్పట్నుంచి క్రికెట్ అంటే పిచ్చి. చిన్న వయసులోనే తన ప్రతిభతో అందర్నీ మెప్పించాడు. క్రికెటే ధ్యాసగా మార్చుకుని బీహార్ తరఫున ఆడి వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ వంటి క్రికెటర్లను ఆకట్టుకున్నాడు. మెగా వేలంలో రాజస్తాన్ రాయల్స్ జట్టు అతడిని 1.1 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఆర్ఆర్ తరఫున ఆడిన మూడో ఇన్నింగ్స్‌లోనూ వైభవ్ అబ్బురపరిచే సెంచరీ సాధించి అందర్నీ మెప్పించాడు. ఎన్నో ప్రశంసలు అందుకున్నాడు.

అయితే ఆ ప్రశంసలు నిజానికి తన తల్లిదండ్రులకు చెందాలని వైభవ్ పేర్కొన్నాడు.నా కోసం నా తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేశారు. మా అమ్మ నాకోసం తెల్లవారుజామునే నిద్రలేచి భోజనం వండి పంపించేది. ఆమె రోజుకు మూడు గంటలు మాత్రమే నిద్రపోయేది. నా కోసం మా నాన్న తన ఉద్యోగం వదిలేసుకున్నారు. కుటుంబాన్ని పోషించేందుకు మా అన్నయ్య పనికి వెళ్లడం మొదలుపెట్టాడు. నా కోసం కుటుంబ సభ్యులందరూ ఎంతో కష్టపడ్డారు. ఎప్పటికైనా సాధించాలని మా నాన్న ప్రోత్సహించేవారు. నా కోసం వాళ్లు చాలా కష్టాలు పడ్డారు. ఈ రోజు నా విజయం కేవలం మా అమ్మ, నాన్నల వల్లే వచ్చింది లి అని వైభవ్ సూర్యవంశీ చెప్పిన వీడియోను ఐపీఎల్ ట్విటర్‌లో పోస్ట్ చేసింది.

# అధిక భద్రత.. మంచి రాబడి మహిళలకు ఈ పథకాలు బెస్ట్



మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయి. వారు ఆర్థిక స్వావలంభన సాధించేందుకు దోహదప డుతు న్నాయి. అయితే అలాంటి పథకాలపై మన మహిళలకు అంతగా అవగాహన ఉండటం లేదు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక భద్రత కోసం లాభదాయకమైన అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. ఇప్పటికే కొన్ని పథకాలు అందుబాటులో ఉండగా.. ఇంకా కొత్త పథకాలు తీసుకురావడంతో పాటు పాత పథకాలను కూడా ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేస్తూ.. మరింత ఆకర్షణీయంగా మార్చుతోంది. అలాంటి బెస్ట్ పథకాలు ప్రత్యేకించి మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం..పోస్టాఫీస్ మంత్లీ ఇన్ కమ్ స్కీమ్(ఎంఐఎస్)..పోస్టాఫీస్ నిర్వహించే ఈ పథకం స్థిరమైన ఆదాయం నెలనెలా కావాలనుకునే వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిలో ఒకసారి పెట్టుబడి పెట్టి.. ప్రతి నెలా వడ్డీని పొందొచ్చు. ప్రస్తుతం వడ్డీ రేటు 7.40గా ఉంది. సింగిల్ గా లేదా జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. దీనిలో కనిష్టంగా రూ. 1000 నుంచి గరిష్టంగా సింగిల్ అకౌంట్లో రూ. 9లక్షలు, జాయింట్ ఖాతాలో అయితే రూ. 15లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆగమనానికి ముహూర్తం ఫిక్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ అప్పుడే




గ్లోబల్ స్టార్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఒ క సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. గత ఏడాదిలో సినిమా పూజా కార్యక్రమాలు జరగగా.. రీసెంట్ గానే ఈ మూవీ షూటింగ్ ప్రారంభించారు. మొదటి షెడ్యూల్ తారక్ లేకుండానే ఫినిష్ చేసేశారు నీల్. గత మూడు రోజుల క్రితమే ఎన్టీఆర్ షూటింగ్ లో పాల్గొన్నారు. ఈ చిత్రంలో కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా.. రవి బస్రుర్ సంగీతం అందిస్తున్నారు. ఓ వైపు ఆర్ఆర్ఆర్, దేవర చిత్రాలతో ఫుల్ ఫామ్ లో ఉన్నారు తారక్. మరోవైపు కేజీఎఫ్, కేజీఎఫ్ 2, సలార్ చిత్రాల్లో హ్యాట్రిక్ హిట్లు కొట్టిన ప్రశాంత్ నీల్ ఉన్నారు. ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా రాబోతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకున్నాయి. అయితే ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని తారక్ ఫ్యాన్స్ అంతా తెగ ఎదురు చసుతున్నారు. ఈ క్రమంలోనే అభిమానులకు ఎన్టీఆర్ ఓ తీపి కబురు చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ నీల్ తో చేస్తున్న మూవీ రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించారు. 2026, జూన్ 25న మూవీ విడుదల చేయనున్నట్టు అనౌన్స్ చేశారు. దీంతో ఆయన ఫ్యాన్స్ అంతా ఈ పోస్టును షేర్ చేస్తూ ఫుల్ వైరల్ చేస్తున్నారు. అలాగే యంగ్ టైగర్ పుట్టిన రోజు కానుకగా మే 20న న వెల్లడించారు.

## తన కెరీర్‌లో అక్కినేని నాగార్జున వదులుకున్న ఇండస్ట్రీ హిట్స్



వెండితెరపై మన్మథుడుగా దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి కొనసాగుతున్న అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు వారసత్వాన్ని కొనసాగిస్తూ రెండో తరంలో నలుగురు అగ్ర కథానాయకుల్లో ఒకరుగా ఉన్నారు. కొత్త రక్తాన్ని వెండితెరకు పరిచయం చేయడంలో ముందుండేవారు. యువసామ్రాట్ నుంచి కింగ్ వరకు కొనసాగిన ఆయన ప్రస్థానంలో ఎన్నో ఇండస్ట్రీ హిట్లు, బ్లాక్ బస్టర్లు ఉన్నాయి. తాజాగా తన 100వ సినిమాను అంత్యంత భారీ బడ్జెట్ తో చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తన కెరీర్ లో నాగార్జున ఎన్నో సినిమాలను వదులుకోవాల్సి వచ్చింది. వాటిల్లో చాలావరకు అన్నీ సూపర్ హిట్ సినిమాలే ఉన్నాయి. కథ నచ్చక, డేట్లు ఖాళీ లేక, మరికొన్ని ఇతర కారణాలతో తన దగ్గరకు వచ్చిన కథలను తిరస్కరించారు. కొందరు దర్శకులకు నో చెప్పారు. అలా చెప్పినవాటిలో మౌనరాగం, ఘర్షణ, దళపతి, మెకానిక్ అల్లుడు, కలిసుందాం రా, ఆహా, బద్రి, ఆర్జీవీ రామాయణం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు తదితర సినిమాలను వదులుకున్నారు. రామ్ గోపాల్ వర్మ 15 సంవత్సరాల క్రితం రామాయణం సినిమా చేద్దామనుకున్నారు. దానికి నాగార్జున ఓకే చెప్పకపోవడంతో ఆయన ప్రాజెక్టు ఆపేశారు. నాగార్జున అయితేనే సినిమా బాగా వస్తుందనేది వర్మ అభిప్రాయం. అలాగే మణిరత్నం దర్శకత్వంలో మౌనరాగం, ఘర్షణ, దళపతి వదులుకున్నప్పటికీ గీతాంజలి లాంటి ఆల్ టైం క్లాసికల్ సినిమా చేశారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు సినిమాకు వెంకీకి బదులుగా నాగ్ ను అనుకున్నారు. కానీ నాగ్ అంగీకరించకపోవడంతో వెంకీ, మహేష్ బాబుతో తెరకెక్కి సూపర్ హిట్ అయింది. దళపతి సినిమాలో అరవింద్ స్వామి పాత్రకు మణిరత్నం అడగ్గా క్యారెక్టర్ చిన్నది కావడంతోపాటు పెద్దగా ప్రాధాన్యత లేదని చేయనన్నారు. పూరీ జగన్నాథ్ బద్రి సినిమాను నాగ్ తో చేయాలని చాలా ప్రయత్నించారుకానీ కుదర్లేదు. చివరకు పవన్ కల్యాణ్ తో తెరకెక్కించారు. ఆ సినిమా బ్లాక్ బస్టర్ యింది. తర్వాత శివమణి, సూపర్ సినిమాలు పూరీతో చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే నాగార్జున తన కెరీర్ లో వదులుకున్న సినిమాలు చాలావున్నాయి. అవన్నీ చేసుంటే ఎంతో బాగుండేదని అక్కినేని అభిమానులు నిరుత్సాహపడుతున్నారు.

## నాగ చైతన్యతో ఆ తప్పు చేయకుండా ఉండాల్సింది సమంత సంచలనం



హీరో నాగ చైతన్య, హీరోయిన్ సమంత జీవితం తెరిచిన పుస్తకమే. హీరో నాగ చైతన్యను సమంత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. నాగ చైతన్య, సమంత 2017లో వివాహం చేసుకున్నారు. అయితే కొన్నాళ్లకే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఈ జంట అక్టోబర్ 2021లో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఇండస్ట్రీలో బెస్ట్ జోడిగా ఉంటారనుకునేలోపే వీరు విడిపోయారు. పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు. అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేశారు. విడాకులపై నాగచైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కాని సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకున్నారు. సమంతతో విడాకులు తర్వాత నాగ చైతన్య శోభితతో రిలేషన్‌లో ఉన్నాడు. నాగ చైతన్య శోభితతో ఉన్న బంధాన్ని పెళ్లిగా మార్చుకున్నాడు. ఈక్రమంలోనే సైలెంట్‌తో శోభితను రెండో వివాహం చేసుకున్నాడు. సమంత ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్నారు. అయితే పెళ్లి తర్వాత ఎవరి జీవితాలు వారు జీవిస్తున్నారు.. కానీ, ప్రేమించుకున్న సమయంలో వీరి చేసిన తప్పు ఇప్పటికీ వారిని వెంటాడుతోంది. సమంత , నాగ చైతన్యలు ప్రేమించుకునే రోజుల్లో చేతిపై ఒకే రకమైన టాటూలు వేయించుకున్నారు. ఇది అప్పట్లో పెద్ద సంచలనంగా మారింది. వీరి పెళ్లికి ముందే ఈ టాటూలు వైరల్ కావడంతో సమంత , నాగ చైతన్య ప్రేమించుకుంటున్నారని అంతా ఫిక్స్ అయ్యారు. దానికి తగ్గట్టునే వీరి పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని సంవత్సరాలకే వీరు విడిపోయారు. అయితే వీరి చేతిపై వేయించుకున్న టాటూలు మాత్రం అలానే ఉన్నాయి. విడిపోతామని తెలియక వీరు ఇలా చేతిపై టాటూలు వేయించుకున్నారు. విడిపోతామని తెలిస్తే..ఎవరూ కూడా ఇలాంటి పని చేయరు. టాటూలపై సమంత రియాక్ట్ అయ్యారు. నేను చెప్పేది ఒక్కటే.. ఎప్పుడూ టాటూ వేయించుకోవద్దు.

## నెక్ట్ మూవీ కోసం పూరీ బడా ప్లాన్.. రంగంలోకి బాలయ్య విలన్



కోలీవుడ్ హీరో విజయ్ సేతుపతితో.. టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ సినిమా చేస్తున్నారు. రీసెంట్ గానే అఫిషియల్ గా అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా ఉండబోతుందని.. ఈ మూవీతో పూరీ గట్టి కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలో క్యాస్టింగ్‌ను ఫైనల్ చేసే పనిలో ఉన్నారు పూరీ. ఇక ఇప్పటికే ఈ మూవీలో సీనియర్ నటి టబు నటిస్తున్నట్టు అనౌన్స్ చేశారు. అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' తర్వాత ఏ తెలుగు సినిమాను ఒప్పుకోని టబు.. ఈ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పూరీ ఈసారి గట్టిగానే ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఇక ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో అప్డేట్ ఇచ్చి ఆడియన్స్ కి షాక్ ఇచ్చారు మూవీ యూనిట్. ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో నటిస్తున్నట్టు ప్రకటించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ మూవీలో ప్రముఖ కన్నడ నటుడు దునియా విజయ్ నటిస్తున్నట్టు సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు. గతంలో నందమూరి బాలకృష్ణ హీరోగా గోపిచంద్ మలినేని దర్శకత్వంలో వచ్చిన వీరసింహా రెడ్డి సినిమాతో నటించారు విజయ్. బాలయ్యకు తగ్గ విలన్ అంటూ అద్భుతంగా నటించారు. దాంతో ఇప్పుడు విజయ్ సేతుపతితో.. దునియా విజయ్ తలపడే సీన్స్ ఎలా ఉంటాయోనని భారీ అంచనాలు క్రియేట్ అవుతున్నాయి. మరోవైపు ఈ సినిమాకు 'బెగ్గర్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. జూన్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాథ్, ఛార్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడీగా రాధికా ఆప్టే నటించనున్నట్లు టాక్ నడుస్తోంది.

## ఆ రోజున థియేటర్లు దద్దరిల్లడం చూస్తారు..



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. డ్రాగన్ వర్కింగ్ టైటిత్‌తో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ తారక్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు. మే 20న తారక్ బర్త్‌డే కానుకగా అవైటెడ్ గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు. సినిమాను 2026, జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని చెబుతు మైత్రీ నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. "ఇద్దరు డైనమిక్ వ్యక్తుల కాంబోలో బాక్సాఫీస్ విధ్వంసం అయ్యే సమయానికి సిద్ధంకండి. 25 జూన్ 2026న థియేటర్లు దద్దరిల్లే సౌండ్స్ మీరు వింటారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ తారక్ పుట్టినరోజున స్పెషల్ గ్లింప్స్ విడుదల చేస్తాం" అని పేర్కొన్నారు.

అయితే తొలుత ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర బృందం ప్రకటించింది. కథ స్పాన్ దృష్ట్యా చిత్రీకరణకు మరి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. అలాగే పోస్ట్ ప్రొడక్షన్స్ పనులు సైతం ఆలస్యమయ్యేలా ఉండటంతో కొత్త విడుదల తేదీని ప్రకటించారు. 'కేజీయఫ్', 'సలార్' సినిమాలకు దీటుగా ఈ సినిమా ఉండాలని, టేకింగ్ – మేకింగ్ విషయంలో రాజీపడకూడదని ప్రశాంత్‌నీల్ భావిస్తున్నారు.

## అక్కాచెల్లెళ్లయిన ముగ్గురు హీరోయిన్లతో హిట్స్ అందుకున్న ఏకైక హీరో ఆయనే



చిత్ర పరిశ్రమలో ఒకే కుటుంబం నుంచి వచ్చిన వారు ఎంతో మంది ఉన్నారు. ఎక్కువగా ఈ తరహా ధోరణి మగవారిలోనే చూస్తుంటాం. అయితే స్త్రీ లలో కూడా ఒకే ఫ్యామిలీ నుంచి వచ్చి రాణించిన వారు ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు ముగ్గురు సినిమాల్లోకి రావడం ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ అలా వచ్చిన ముగ్గురు హీరోయిన్స్ తో కూడా నటించి, హిట్ కొట్టిన ఏకైక హీరో మాత్రం ఒక్కరే ఉన్నారు. ఆ స్టోరీ ఏంటో మీకోసం ప్రత్యేకంగా..ముందుగా ఆ అక్కాచెల్లెళ్లు ఎవరంటే.. నగ్మా, జ్యోతిక, రోషిణి. ప్రముఖ నటి నగ్మా గురించి అందరికీ తెలిసిందే. తన అందంతో, నటనతో పలు భాషలలో కూడా అవకాశాలు అందుకుంది. స్టార్ హీరోలందరి సరసన నటించిన నగ్మా.. తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అయితే ఇప్పటి వరకు వివాహం చేసుకోకుండా.. సింగిల్‌గానే ఉంది. అంతకు ముందు ఈమె శరత్ కుమార్‌తో పాటు మాజీ బీసీసీఐ అధ్యక్షుడు సౌరబ్ గంగూలితో డేటింగ్ చేసి వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం రాజకీయాల్లో రాణిస్తూ బిజీగా ఉంది. జోతిక సైతం సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళ భాషల్లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేసింది. చంద్రముఖి అంటే తెలుగు ప్రేక్షకులకు జ్యోతికనే అని చెప్పాలి. అంతలా ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యారు. ప్రముఖ తమిళ నటుడు సూర్యను ఆమె లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు బ్రేక్ ఇచ్చిన జ్యోతిక.. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఇక రోషిణి సైతం తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. ఆమె తెలుగులో నటించింది కేవలం రెండు సినిమాలే అయినప్పటికీ తనదైన నటనతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ ముగ్గురు సిస్టర్స్ తో నటించి హిట్ అందుకున్న ఏకైక హీరో అంటే మెగాస్టార్ చిరంజీవి అనే చెప్పాలి. మెగాస్టార్ చిరంజీవి ఈ ముగ్గురు సిస్టర్స్ తి నటించి బ్లాక్ బస్టర్స్ అందుకున్నారు. ముందుగా నగ్మాతో ఘరానా మొగుడు, రిక్షావోడు, ముగ్గురు మొనగాళ్లు సినిమాల్లో నటించారు. ఘరానా మొగుడు, రిక్షావోడు చిత్రాలు మంచి హిట్ సాధించాయి. అలానే జ్యోతికతో వివి వినాయక దర్శకత్వంలో ఠాగూర్ చిత్రం చేశారు. ఆ సినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. అంతే కాకుండా రోషినితో కలిసి మాస్టర్ సినిమాలో నటించారు మెగాస్టార్.

## బన్నీ.. అట్లీ.. హీరోయిన్ ఎవరో తెలుసా..



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. ఇటీవల అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. దీనికి సంబంధించిన గింప్స్‌ను విడుదల చేశారు. ముంబైలో చడీచప్పుడు కాకుండా షూటింగ్ షురూ చేసినట్టు టాక్. ఈ అయితే ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లకు అవకాశం ఉందని తెలిసింది. జాన్వీ కపూర్ పేరు ముందు నుంచీ గట్టిగా వినిపిస్తోంది. మృణాల్ ఠాకూర్‌నీ కథానాయికగా ఎంచుకొన్నారని వార్తలొచ్చాయి. ఇప్పుడు మూడో హీరోయిన్ పేరు బయటకు వచ్చింది. ఇందులో మూడో హీరోయిన్‌గా అనన్యా పాండే ఎంపికైనట్లు

వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్ద పీట వేస్తున్న చిత్రమిదని ప్రకటన రోజు విడుదల చేసిన వీడియోతో అర్థమైంది. అంతర్జాతీయ గ్రాఫిక్స్ సంస్థలు

ఈ సినిమా కోసం పని చేస్తున్నాయి.

ఇందులో కథ ప్రకారం బన్నీ డ్యూయల్ రోల్‌ఓల కనిపిస్తారని మొదటి నుంచీ టాక్ నడుస్తోంది. సన్‌పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

దాదాపు రూ.600 కోట్లకుపైగానే పెట్టుబడి పెడుతున్నట్టు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

## టామ్ క్రూయిజ్ తో యానాడి ఆర్మాస్ జూలకటక



'మిషన్ ఇంపాజిబుల్' హీరో టామ్ క్రూయిజ్‌ఆరు పదులు దాటి రెండేళ్ళవుతున్నా, ఇప్పటికీ ప్రేమయాత్రలకు సిద్ధం అంటున్నాడు. ఇప్పటికే మూడు పెళ్ళిళ్ళు చేసుకొని విడాకులు తీసుకున్న టామ్ క్రూయిజ్తా. జాగా క్యూబన్ – స్పానిష్ నటి యానా డి ఆర్మాస్ తో చెట్టాప ట్టాలేసుకు తిరుగుతున్నాడని తెలుస్తోంది. వీరిద్దరూ "నీకూ నీ వారు లేరు... నాకూ నా వారు లేరు..." అని పాడుకుంటూ 'ఛల్ మోహనరంగా...' అంటూ షికార్లు చేస్తున్నట్టు సమాచారం. ఒకసారి కాదు రెండు సార్లు కాదు ఇప్పటికే పలుమార్లు క్రూయిజ్, ఆర్మాస్ జోడీ ఫ్యాన్స్ కంట పడింది. ఇటీవల వీరిద్దరూ 'సిన్నర్స్' సినిమా ప్రీమియర్ చూస్తూ ఓ ప్రేక్షకుడు వాష్ రూమ్ పోయి వస్తూ ఉండగా దొరికిపోయారట.

ఆ సినీ ఫ్యాన్ 'అసలు సినిమా అంటే ఇది కదా... ఈ ఇయర్ లో బెస్ట్ మూవీ చూశాను...' అంటూ పోస్ట్ చేశాడు. అతని కామెంట్ 'సిన్నర్స్' గురించి అనుకుంటే పొరబాటే! టామ్– యానా ప్రేమయాత్ర ఇంకెలా సాగుతోందో అన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఇంతకు ముందు మ్యాడ్రిడ్ నుండి లండన్ కు వస్తూ ఒకే హెలికాప్టర్ నుండి దిగుతున్న టామ్ – యానా కెమెరా కళ్ళకు చిక్కారు. ఫిబ్రవరి 14న వేలంటైన్స్ డే సందర్భంలోనూ

ఈ జంట కలుసుకుంది. అయితే వారి ఏజెంట్స్ టామ్ – యానా మధ్య బంధాన్ని శంకించరాదు– వారిది 'ప్లేటోనిక్ లవ్' అంటూ కీర్తించారు. తరువాత లండన్ లోని లెయిసెస్టర్ స్క్వేర్ లోనూ కనిపించారు. వారిద్దరూ తాము కలసి నటించబోయే సినిమాల గురించి చర్చించుకుంటున్నారని వారి సన్నిహితులు చెబుతున్నారు. ఆ చర్చ ఎటు దారితీస్తుందో చూడాలి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861